Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health    Best for Readers    THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 87 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 01 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 87 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 01 April 2026 PAGES : 8 PRICE : 3/-


## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 31)
క్యాన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉంచాలనేదే తమ లక్ష్యమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ (ధీుశ్రీఖనితీఅంప్ణఖు) అన్నారు. ఆస్పత్రిలో అడ్వాన్స్ అల్ట్రాసౌండ్ సహా పలు పరికరాలు, అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. ▶మిగతా 2లో

## గతంలో అబద్ధాలను అడ్డుకోలేక ఓడిపోయాం: అచ్చెన్నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 31)
గతంలో తాము అభివృద్ధి చేయక ఓడిపోలేదని, వైసీపీ ప్రచారం చేసిన అబద్ధాలను సమర్థవంతంగా అడ్డుకోలేక ఓటమి పాలయ్యామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మూలపేట పోర్టు నిర్మాణంపై మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఇతర వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈసారి అబద్ధాలకు తావులేదని, ప్రతి తప్పుడు ▶మిగతా 2లో

## ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం: ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 31)
ప్రపంచం అస్థిరత్వంతో సతమతమవుతూ, అశాంతి జ్వాలలతో దహించుకుపోతున్న క్లిష్ట సమయంలో సాంస్కృతిక వారసత్వమే మానవాళికి మార్గం చూపుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇవాళ మహావీర్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని కోబా తీర్థ్‌లో ఏర్పాటు చేసిన 'సమ్రాట్ సంప్రతి మ్యూజియం'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ మ్యూజియం ఇచ్చే సందేశం కేవలం భారతదేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి అత్యంత కీలకమని అన్నారు.అశోక చక్రవర్తి మనవడు, అహింసా మార్గాన్ని ప్రచారం చేసిన సమ్రాట్ సంప్రతి పేరుతో ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా సేకరించిన జైన సమాజానికి చెందిన అమూల్యమైన కళాఖండాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. వీటిలో కొన్ని 1000 సంవత్సరాల కంటే పురాతనమైనవి కావడం విశేషం. దశాబ్దాల పాటు తమ జీవితాలను అంకితం చేసి, భారతదేశం, నేపాల్ నుంచి ఈ కళాఖండాలను సేకరించిన జైన సన్యాసి ఆచార్య పద్మసాగర్ సూరీశ్వర్జీ సేవలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ మ్యూజియం కేవలం కళాఖండాల భాండాగారం మాత్రమే కాదని, ఇది జైన ఆరాధనకు, సంస్కృతికి, వారసత్వ పరిరక్షణకు ఒక శక్తిమంతమైన కేంద్రమని ప్రధాని మోదీ అభివర్ణించారు. కోబా తీర్థ్ ఎంతో కాలంగా శాంతికి, ఆధ్యాత్మిక సాధనకు నెలవుగా ఉందని గుర్తుచేశారు. ఈ మ్యూజియం రూపకల్పనలో వేదాలు, పురాణాలు, ఆయుర్వేదం వంటి భారతీయ సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని, ఇది మన భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు ఈ కేంద్రాన్ని పెద్ద సంఖ్యలో సందర్శించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ▶మిగతా 2లో

# నేడు నెల్లూరు, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 31)
ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (ఏప్రిల్ 1) నెల్లూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఒకే రోజు రెండు విభిన్నమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఒకవైపు సంక్షేమానికి, మరోవైపు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదట నెల్లూరు జిల్లా వింజమూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. అనంతరం కడప జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టకు చేరుకుని, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా పేదలకు పెద్ద ఎత్తున నగదు బదిలీ జరుగుతోంది. గడిచిన 22 నెలల్లోనే ప్రభుత్వం పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు రూ.60,437 కోట్లను అందించింది. ఇందులో భాగంగా ఏప్రిల్ నెలకు గానూ రాష్ట్రవ్యాప్తంగా 62.60 లక్షల మంది పింఛనుదారులకు రూ.2,724 కోట్లను విడుదల చేసింది. సీఎం పర్యటించనున్న నెల్లూరు జిల్లాలో 2.91 లక్షల మందికి రూ.128 కోట్లు, ఉదయగిరి నియోజకవర్గంలో 39,330 మందికి రూ.17.81 కోట్లు, వింజమూరు మండలంలో 5,484 మందికి రూ.2.47 కోట్లు పింఛన్ల రూపంలో అందనున్నాయి.

సీఎం పర్యటన సాగేదిలా... ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11 గంటలకు వింజమూరుకు చేరుకుంటారు. అక్కడి ఉత్తర ఎస్సీ కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పాతూరు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2:15 గంటలకు ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. వింజమూరు పర్యటన ముగించుకుని, సాయంత్రం 4:25 గంటలకు సీఎం చంద్రబాబు కడప జిల్లా ఒంటిమిట్టకు చేరుకుంటారు. సాయంత్రం 6:15 గంటలకు కోదండరామస్వామి వారిని దర్శించుకుని, ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత 6:45 గంటలకు కల్యాణ వేదిక వద్ద జరిగే శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి పాల్గొంటారు. స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేస్తారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి బుధవారం రాత్రి ఒంటిమిట్టలోనే బస చేయనున్నారు.

## రాష్ట్ర విభజన కంటే.. వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం: నిమ్మల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 31)
రాష్ట్ర విభజన, వైకాపా దివాలా పాలన అనంతరం ఇప్పుడిప్పుడే పరిస్థితి మెరుగవుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సీఎం చంద్రబాబు ఎలా మెరుగుపరుస్తున్నారో వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్‌తో కలిసి నిమ్మల పాల్గొన్నారు.

"అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోంది. 2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర విభజన కంటే గత వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం జరిగింది. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు అందిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నాం. విధ్వంసమైన పోలవరాన్ని గాడిలో పెట్టాం. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసేలా పనులు చేస్తున్నాం. సంపద సృష్టిస్తూ.. ప్రజలకు సంపద పంచేలా చంద్రబాబు పాలన సాగుతోంది" అని నిమ్మల వివరించారు.

## పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట.. 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 31)
ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న ఈ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది.వివరాల్లోకి వెళితే... రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి అనే రెండు కీలక ▶మిగతా 2లో

## అమరావతి చట్టబద్ధత తీర్మానం పనికిరాదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 31)
రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం చేసిన తీర్మానం పనికిరాదని, రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. సోమవారం ఉదయం 'చలో మూలపేట' కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నౌపడ కూడలి వద్ద వైకాపా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రూ.లక్షల కోట్లు అప్పులు చేసి రాజధానిలో ఖర్చు పెడితే ఎప్పటికి పూర్తవుతుందని బొత్స ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.3.50 లక్షల కోట్లు అప్పు తెచ్చి అందులో రూ.వెయ్యి కోట్లయినా పేద ప్రజల కోసం ఖర్చు చేశారా అని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు నిలదీశారు. తీర్మానం చేస్తే రాజధాని నిలుస్తుందా..? ▶మిగతా 2లో

## ఇరాన్ ఓడిపోయే వరకు యుద్ధం కొనసాగించండి..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 31)



ఇరాన్ ఓడిపోయేవరకు యుద్ధం కొనసాగించాలని గల్ఫ్ దేశాలు కోరుకుంటున్నాయట (×తీుఅ ఖుతీ). ప్రస్తుత పాలనాయంత్రాంగం పూర్తిగా కూలిపోయేవరకు యుద్ధం ముగించవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రైవేట్‌గా కోరాయట. అలా కోరిన దేశాల జాబితాలో సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, బహ్రెయిన్ ఉన్నాయని అసోసియేటెడ్ ప్రెస్ సంచలన కథనం వెల్లడించింది. "నెల రోజులుగా జరుగుతోన్న యుద్ధంలో ఇరాన్ చెప్పుకోదగ్గ స్థాయిలో బలహీనపడలేదు. ఇరాన్ నాయకత్వంలో గణనీయమైన మార్పు రావాలి. అప్పటివరకు సైనికచర్య ముగియకూడదు" అని ఆ దేశాల అధికారులు ప్రైవేటు సంభాషణలో భాగంగా ట్రంప్ ను కోరారని ఆ వార్తా ఏజెన్సీ కథనం వెల్లడించింది. ఈ మేరకు అమెరికా, ఇజ్రాయెల్, గల్ఫ్ అధికారులను ఉటంకించింది. ఇరాన్‌పై దాడి గురించి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంపై, యుద్ధం కారణంగా సంభవించే హెచ్చరికలను పట్టించుకోకపోవడంపై ఈ చర్చల సందర్భంగా ఆయా దేశాలు అసంతృప్తి వ్యక్తంచేశాయట. ఈ ఘర్షణలు ఎలాగూ కొనసాగుతున్నాయి గనక.. టెహ్రాన్‌లోని మతపెద్దల పాలనను పూర్తిగా కూలదోయడానికి ఇదొక చరిత్రాత్మక ▶మిగతా 2లో

## మహిళలకు నెలకు రూ.3వేలు.. అస్సాంలో భాజపా మ్యానిఫెస్టో విడుదల



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 31)
అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. భాజపా మంగళవారం మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ▶మిగతా 2లో

## మొదటిపేజీ తరువాయి

## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

"బీడీఎల్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ఆస్పత్రికి విరాళంగా ఇచ్చారు. ఏఐ సాంకేతికత కలిగిన యంత్రం ఇది. తక్కువ సమయంలోనే స్కానింగ్ చేసి కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. దాతల సహకారంతో ఆస్పత్రిలో పేదలకు మెరుగైన సేవలు అందించగలుతున్నాం. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, పారిశ్రామికవేత్తలు, దాతల సహకారంతో ఆస్పత్రి ఈ స్థాయికి చేరింది. త్వరలో దీన్ని విస్తరిస్తాం. ఏపీ రాజధాని పరిధి తుళ్లూరులో మరో వారం రోజుల్లో ఆస్పత్రి నిర్మాణం ప్రారంభిస్తాం" అని బాలకృష్ణ తెలిపారు.

## గతంలో అబద్ధాలను అడ్డుకోలేక ఓడిపోయాం: అచ్చెన్నాయుడు

ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో ఎండగడతామని చెప్పారు.జగన్ హయాంలోనే మూలపేట పోర్టు పనులు 70 శాతం పూర్తయ్యాయని వైసీపీ నేతలు చెబుతున్న మాటలపై అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. "70 శాతం పనులు పూర్తయ్యాయని దొంగ పేపర్లు, దొంగ ఛానళ్లలో ప్రచారం చేసుకోవడం మీకు అలవాటైపోయింది. మరి అంత శాతం పనులు పూర్తయితే అక్కడకు షిప్పులు ఎందుకు రావట్లేదో సమాధానం చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు. అవగాహన లేని వారు మాట్లాడితే వదిలేయవచ్చు కానీ, సీనియర్ నేతలు కూడా పచ్చి అబద్ధాలు మాట్లాడటం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మూలపేట పోర్టును త్వరితగతిన పూర్తి చేసి జిల్లా ముఖచిత్రాన్ని మారుస్తామని చెప్పారు.

## ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం: ప్రధాని మోదీ

ఈ మ్యూజియంలో జైన తత్వశాస్త్రం, తీర్థంకరుల జీవితాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాలు, ఆలయ నమూనాలు, చారిత్రక కళాఖండాలతో కూడిన ఏడు గ్యాలరీలు ఉన్నాయి. సంప్రదాయ ప్రదర్శనలతో పాటు ఆధునిక డిజిటల్, ఆడియో-విజువల్ టెక్నాలజీని మేళవించి సందర్శకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నారు.

'వికాస్ భీ, విరాసత్ భీ'కి ఇది నిదర్శనమన్న గుజరాత్ ప్రభుత్వం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఈ మ్యూజియం సాంస్కృతిక పరిరక్షణ కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం రెండూ) అనే ప్రభుత్వ దార్శనికతకు ఈ మ్యూజియం నిదర్శనమని, ప్రధాని చేతుల మీదుగా ఇది ప్రారంభం కావడం జైన సమాజానికి గర్వకారణమని తెలిపారు.

## ఇరాన్ ఓడిపోయే వరకు యుద్ధం కొనసాగించండి..

అవకాశమని కొన్ని దేశాలు అభిప్రాయం వ్యక్తం చేశాయని పేర్కొంది.

హర్మూజ్ గురించి నాకెందుకు.. ఎపిక్ ఫ్యూరీని ఆపేస్తా..!

అమెరికా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో యుద్ధరంగంలోకి దిగడంతో ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేసిన సంగతి తెలిసిందే. దానిని తెరిపిస్తామని ట్రంప్ ప్రకటనలు చేశారు. అయితే ఇప్పుడు వాటికి భిన్నమైన కథనాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ రాసుకొచ్చింది. ఇరాన్‌పై సైనిక చర్యను ముగించడానికి తాను సిద్ధంగా ఉన్నానని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. హర్మూజ్ ఇప్పటికీ మూతపడే ఉన్నా.. ట్రంప్ ఈ ఆలోచన చేస్తున్నారట. ఈ కథనాలు ఇలాఉంటే.. మరోవైపు పశ్చిమాసియాలో అమెరికా బలగాల మోహరింపులు పెరుగుతుండటం గమనార్హం.

## పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట.. 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ

విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.

డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.

గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

## అమరావతి చట్టబద్ధత తీర్మానం పనికిరాదు

అమరావతి జపం తప్ప మిగిలిన ప్రాంతాల అభివృద్ధి పట్టదా అని ప్రశ్నించారు. అప్పట్లో పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లో పెట్టి అభివృద్ధి చేశారని చివరికి అక్కడి నుంచి తరలిరావాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిలో పెట్టుబడి పెట్టి ఆ ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తున్నారన్నారు. శాసనసభ పెట్టుకొని ఇక్కడే రాజధాని ఉండాలని చెప్పి ఢిల్లీకి కాగితం పట్టుకొని వెళుతున్నారని, తర్వాత వచ్చిన ప్రభుత్వం అక్కడ రాజధాని పనికి రాదంటే ఏం చేస్తారని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో రాజధాని ఎన్నో సార్లు మారిందని, అమరావతి నుంచి ఇంకో ప్రాంతానికి రాజధాని వెళ్లదా అని అడిగారు. రూ.లక్షల కోట్లు అమరావతిలో పెడితే ఆ ప్రాంతమే అభివృద్ధి చెందుతుందని.. అమరావతి చుట్టూ ఉన్నవారు అప్పుడు అమరావతిని వదిలేసి వెళ్లిపోండని ఇతరులను అంటే అప్పుడు ఏం చేయాలని ధర్మాన ప్రసాదరావు సందేహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న సంపదను తీసుకెళ్లి అమరావతిలో కేంద్రీకృతం చేస్తున్న వ్యక్తుల్ని కాల్చేయాలని వ్యాఖ్యానించారు.

## మహిళలకు నెలకు రూ.3వేలు.. అస్సాంలో భాజపా మ్యానిఫెస్టో విడుదల

ఇందులో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)తో పాటు మహిళలకు నెలకు రూ.3వేలు అందిస్తామంటూ పలు హామీలు ప్రకటించింది. మొత్తం 31 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ , ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు. కాగా.. 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 31)

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చెల్లించవల్సిన పరిహారం, ఉద్యోగాలు, ప్రత్యేక పింఛన్లు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గత సమావేశంలో లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై పురోగతిని పరిశీలించిన కలెక్టర్, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విన్నారు. బాధిత కుటుంబాలకు అందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రత్యేక పింఛన్ల అంశాలపై ప్రత్యేకంగా చర్చించి, ఇప్పటికే కొన్ని కేసుల్లో పింఛన్ల మంజూరు పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన కేసుల్లో కూడా ఆలస్యం లేకుండా పరిష్కారం చూపించాలని అధికారులకు సూచించారు.అలాగే ఏప్రిల్ నెల నుంచి ఎస్సి,ఎస్టి ప్రాంతాల్లో నెలకు ఒకసారి పర్యటనలు నిర్వహించి, స్థానిక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సింగయ్య, చీరాల, రేపల్లె ఆర్డీవోలు చంద్రశేఖర్, శ్రీదేవి, డీఎంహెచ్‌వో విజయమ్మ , పోలీస్ అధికారులు అధికారులతో పాటు కమిటి సభ్యులైన అధికారులు ,స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు వేము భగవాన్ దాస్, ఆల్ఫ్రెడ్ రాజా సువి సల్మాన్, మిల్టన్ లూథర్ శాస్త్రి, కే వెంకట ప్రసాద్, డి. పోతురాజు పాల్గొన్నారు.

## చెర్లోపల్లి గ్రామంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 31)

గ్రామాల్లోని పాడి పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, రైతులకు అండగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ముందే గుర్తిస్తే పశువుల ప్రాణాలను కాపాడటమే కాకుండా, పాల దిగుబడి పెరిగి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చిన పశువులకు నిపుణులైన డాక్టర్లచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి ఉచిత వైద్య సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి. పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులను పాటించి లాభాలు గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రతాప్, కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ యు కృష్ణమోహన్, ఏఎంసి వైస్ చైర్మన్ తిమోతి, ఏఎంసి డైరెక్టర్ షహనాజ్, టిడిపి నాయకులు బొంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల అందాల పోటీలు



(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, మార్చి 31)

మండలంలోని పెద్దగోగులపల్లి గ్రామం నందు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఏఎంసి ఛైర్మెన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ దూడల సంరక్షణ గురించి వివరించారు. నేటి లేగ దూడల సంరక్షణ రేపు మంచి పాడి గేదలుగా రూపాంతతరం చెందుతాయి. కాబట్టి ప్రతి ఒక్కరు ముర్రుపాలు దూడ పుట్టిన 30 నిమిషాల లోపు తాపించి తర్వాత బొడ్డు తీగలు కత్తిరించి అయోడిన్ అద్దాలన్నారు. ధనుర్వాతం రాకుండా టెట్వాక్ ఇంజక్షన్ వేయించుకోవాలి, సెక్స్ సార్టెడ్ సెమెన్ యొక్క ప్రాముఖ్యతను వివరించి కేవలం 150 రూపాయలకే ఒక డోస్ అందించడం జరుగుతుంది. ఇందులో పెయ్యదూడలు మాత్రమే పుట్టడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేలుజాతి దూడలకు అందాల పోటీలు నిర్వహించి ఉప్పు ఇటుకలు, బి కాంప్లెక్స్, నత్తల నివారణ మందులు, ప్రతి ఒక్క రైతుకు బహుమతులు, మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రరెడ్డి, సిఎస్‌పురం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ రమేష్, సిఎస్ పురం మండల పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, పామూరు పశువైద్యాధికారి డాక్టర్ హనుమాన్ సాహెబ్, సంచార పశు వైద్యాధికారి పునుగుపాటి జయ వెంకట సాయి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి, మన్నెపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మాల కొండయ్య, మండల ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు, కూటాగుళ్ళ మహబూబ్ భాష, పెద్దగోగులపల్లి గ్రామ టీడీపీ నాయకులు పునుగుపాటి రవికుమార్, గల్లా చెన్నయ్య, మిరియం మల్లిఖార్జున, పునుగుపాటి వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు, రెండు

## పరిశ్రమల స్థాపన, ఉత్పత్తుల ఎగుమతులను ధికారులు ప్రోత్సహించాలి


### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 31)




పరిశ్రమల స్థాపన, ఉత్పత్తుల ఎగుమతులను అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఉత్పత్తులు, ఎగుమతుల ప్రోత్సాహక జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జరిగింది. అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నతమైన పారిశ్రామికవేత్తలు అయ్యేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక, సామాజికంగా వెనుకబడిన సామాజిక వర్గాల వారి తలసరి ఆదాయం పెరగాలన్నారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్తలను తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా పరిశ్రమల స్థాపనలో ఎస్సీ, ఎస్టీలకు భూమి లేనందున అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ఎస్సీలలో ఎవరైనా ముందుకు వస్తే, అలాంటి వారికి రుణం ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. వారికి అన్ని అనుమతులు ఇప్పించి, పారిశ్రమలు స్థాపించే వరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ లపై చిన్న చూపు పోవాలి, సమాజం మారాలి, వారి ఎదుగుదలకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు పెట్టుబడిదారులుగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న బాపట్ల జిల్లాలోనూ ప్రభుత్వం ఇచ్చే పరిశ్రమల ప్రోత్సాహక రాయితీలను ఇతర సామాజిక వర్గీయులే పొందడం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు అన్ని సామాజిక వర్గాలకు సమానంగా అందాలని ఆయన సూచించారు.న పరిశ్రమల స్థాపనకు నమోదైన 57 దరఖాస్తులలో సింగల్ డెస్క్ విధానంలో 41 పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇచ్చామని కలెక్టర్ చెప్పారు. మిగిలిన 16 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే పిఎంఈజిపి పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 118 యూనిట్లు స్థాపించాలని లక్ష్యం కాగా, 365 దరఖాస్తులను బ్యాంకు అధికారులు పరిశీలించాయన్నారు. 135 యూనిట్లు స్థాపనకు అధికారికంగా అనుమతులు మంజూరయ్యాయన్నారు. మిగిలినవి ఆయా దశల్లో ఉన్నాయన్నారు. జిల్లాలో స్థాపించిన 88 యూనిట్లకు రూ.1.38 కోట్ల నగదు ప్రోత్సాహకాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ ఏకగ్రీవంగా ఆమోదించారు. పర్యాటక రంగం అభివృద్ధిలో ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదిగేలా సహకరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వారిలో స్ఫూర్తి రగిలించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సులు జిల్లాలో విరివిగా నిర్వహించాలని ఫ్యాఫ్టా రాష్ట్ర కార్యదర్శి భక్తవత్సలం కలెక్టర్ ను కోరారు. కొత్తగా ఏర్పాటైన బాపట్ల జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తే ఎస్సీ, ఎస్టీలు ముందుకు వస్తారన్నారు. నియోజకవర్గాల వారీగా ఈ సదస్సులను నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను, ఫుడ్ ప్రాసెసింగ్ పర్యాటక, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులు, పీఎంఈజీపి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. అనుబంధశాఖల అధికారులను ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జిఎం వై రామకృష్ణ, ఎల్‌డిఎం శివకృష్ణ, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకురాలు విజయనిర్మల, మత్స్య శాఖ డిడి గాలి దేముడు, తదితరులు పాల్గొన్నారు.






ప్రకాశం | మార్కాపురం | బాపట్ల


షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
01.04.26    బుధవారం


# అద్దంకి అసెంబ్లీ ఎస్సీ కానుందా?

## ప్రజల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్!

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 31)

రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల పెంపుదల నేపథ్యంలో రాజకీయాల పురిటి గడ్డ అద్దంకి నియోజకవర్గం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. నియోజకవర్గాలు 175 నుంచి 263 కి పెరుగుతున్న నేపథ్యంలో అద్దంకి ఎస్సీ రిజర్వుడు అవుతుందనే చర్చ ప్రజల్లో విస్తృతంగా జరుగుతుంది. మార్టూరు ప్రత్యేక నియోజకవర్గం అయితే బల్లికురవ, సంతమాగులూరు మార్టూరులో కలుస్తాయని కొరిశపాడు, పంగులూరు, అద్దంకి ఈ మూడు మండలాలు ప్రత్యేక




(తరువాయి 4లో...)

# ఇప్పటికే గబ్బు పట్టించారు...

## ఇంకా పట్టించకండి

**శానిటేషన్ పనులపై ఎమ్మెల్యే కందుల సమీక్ష**

**తాను చెప్పినట్లుగా రూట్ మ్యాప్ వేసుకుని పని చేయండి**

**ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తనకు తెలియజేయండి**

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 31)

పొదిలి మున్సిపాల్టీని శానిటేషన్ విషయంలో ఇప్పటికే గబ్బు పట్టించారని, ఇంకా పట్టించకండి అంటూ శానిటేషన్ సిబ్బంది పై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం పొదిలి మున్సిపాల్టీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సమీక్షించారు. ప్రధానంగా శానిటేషన్, సాగర్ నీటి విడుదల, ఇంటి పన్నుల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన శానిటేషన్ సిబ్బంది తీరు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొదిలి పట్టణంలో శానిటేషన్ పని సక్రమంగా జరగకపోవడానికి గల కారణాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. పొదిలి పట్టణాన్ని వదిలేసి బుచ్చనపాలెం, కొత్తపాలెం ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇక నుంచి ఏ నాయకుడు చెప్పినా మీకు సంబంధం లేదని తాను ఇచ్చిన రూట్ మ్యాప్ ప్రకారం రోజుకు నాలుగు వార్డులు (తరువాయి 4లో...)

# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమయిన వార్షికోత్సవ వేడుకలు

**వేద పండితుల మంగళ శాసనాలతో**

**వార్షికోత్సవ వేడుకల అంకురార్పణ**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,**

**భక్తి శ్రద్ధలతో శ్రీ అయ్యప్పస్వామి మహా పడి భజన**



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మార్చి 31)

శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 19 సంవత్సరాలు పూర్తి చేసుకొని 20వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలి రోజు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల నిర్వహణలో గోపూజ, బ్రాహ్మణ అనుజ్ఞ జ్యోతి ప్రజ్వలన, మహా గణపతి పూజ, క్షేత్ర ప్రతిష్ఠిత దేవతామూర్తులకు పంచ వింశతి కలశ స్నపన అనంతరం తత్త దేవతా మూల మంత్ర హవన పూర్వకముగా ప్రాయశ్చిత్త హోమములు నిర్వహించారు. మహాగణపతి,విష్వక్సేన ఆరాధనలు, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాసన మార్జనలు,రక్ష సూత్రధారణ,ఆచార్య రుత్విజవరణలు,విహిత మంటపార్చన, మృత్సంగ్రహణము, అంకురారోహణ, ప్రధాన దేవతా వాహనాదులు, సర్వతో భద్ర మండప ఆవాహన, ప్రధాన కలశ స్థాపన,అగ్నిమధన, అగ్ని ప్రతిష్ఠ,శ్రీ చక్ర నవర్చన,మహా విద్యా పారాయణ, చండి సప్త సతి పారాయణ హవనాదులు, శ్రీ సుదర్శన మన్యు సూక్త హవనాదులు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు మంగళ వాయిద్యాలు,వేద మంత్రాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శిద్దా రాఘవ రావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో కొలువై ఉన్న సర్వ దేవతా మూల విరాట్టులకు, గోమాతకు విశేష పూజలు నిర్వహించారు. 20వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా మూల విరాట్టులకు విశేషపూల అలంకారాలు, విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. ఆధ్యాత్మిక వాతావరణ శోభతో శ్రీ హరిహర క్షేత్రం నెలకొంది.

**వైభవంగా శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి వారి అష్టాదశ సోపాన పడి పూజ**

హరిహర క్షేత్రం 20వ వార్షికోత్సవం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ప్రముఖ వేద పండితులు ఆగమ విశారద కృష్ణ శర్మ నిర్వహణలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .సాక్ష్యాత్తూ శబరిమల సన్నిదానం తలపించే రీతిలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. (తరువాయి 4లో...)

# కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 31)

ఇటీవల మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం విజయ సునీతకు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. మంగళవారం కలెక్టరేట్‌లో ఆమెకు మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలు కలసి పూల మొక్కలు అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా భాజాపా నాయకులు, గిద్దలూరు వీఆర్వోల సంఘం నాయకులు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. (తరువాయి 4లో...)


## శ్రీ హరిహరక్షేత్రం 20వ వార్షికోత్సవ ఆహ్వానము




**కార్యక్రమ వివరములు**

**తేది. 31-03-2026 మంగళవారం సాయంత్రం గం. 6-00 లకు**

గోపూజ, బ్రాహ్మణనుజ్ఞ విఘ్నేశ్వరపూజ, విష్వక్సేన ఆరాధనలు, పుణ్యాహము, పంచగవ్య ప్రాశన మార్జనలు, రక్షాసూత్రధారణ, ఆచార్యాది ఋత్విజవరుణలు, ఆవాహిత మంటపార్చనలు, మృత్సంగ్రహణ, అంకురార్పణలు, ప్రధాన దేవతా హవనములు, అగ్నిమధనములు, అగ్ని ప్రతిష్టాపనలు, శ్రీ చక్రనవావరణార్చన, మహా విద్యాపారాయణ,చండీసప్తశతీ పారాయణ హవనములు, శ్రీ సుదర్శన మన్యు సూక్త హవనములు.

**తేది. 31-03-2026 మంగళవారం రాత్రి**

శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి వారి (అష్టాదశ సోపాన) మహాపడిపూజ అనంతరము తీర్థప్రసాద వినియోగము జరుగును.

**తేది. 01-04-2026 బుధవారం ఉదయం గం. 8-00 లకు**

శ్రీ మహాగణపతి, సుబ్రహ్మణేశ్వర స్వామి వార్లకు అభిషేకము, ప్రాతరౌపాసన, నిత్య హోమములు, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీ పార్వతీ సమేత నగరేశ్వరస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్లకు విశేష అభిషేకములు జరుగును. అనంతరము మూతమంత్ర హోమములు, కళాన్యాస హోమములు, శ్రీ చక్రార్చన జరుగును.

**తేది. 01-04-2026 బుధవారము మధ్యాహ్నము**

మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకము, మహా వైభవముగా నిర్వహించబడును. అర్చనానంతరం **అన్నప్రసాదవితరణ**

**తేది. 01-04-2026 బుధవారము సాయంత్రం గం. 6-00 లకు**

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీ పార్వతీ సమేత నగరేశ్వరస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్లకు నగరోత్సవము

**తేది. 01-04-2026 బుధవారము రాత్రి గం. 8-00 లకు శ్రీ హరిహర శాంతి కల్యాణ మహోత్సవము**

రాత్రి గం. 08-30 ని॥లకు **ప్రసాద వితరణ** కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొని శ్రీ హరిహర క్షేత్ర దేవతామూర్తులను దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించగోరుచున్నాము.


శిద్దా వెంకటేశ్వరరావు


శిద్దా పాండురంగారావు


శిద్దా రాఘవరావు
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు


బొమ్మిశెట్టి వెంకట శ్రీనివాసరావు


శిద్దా వెంకటేశ్వరరావు


శిద్దా సూర్యప్రకాశరావు


శిద్దా హనుమంతరావు


శిద్దా వెంకట హనుమంతరావు


శిద్దా సుధాకర్

**శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రస్ట్,**
చీమకుర్తి, ప్రకాశం జిల్లా

## వేసవి తాపాన్ని తగ్గించేందుకే చలివేంద్రాలు

**పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మార్చి 31)**

వేసవి తాపాన్ని తగ్గించేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని చీమకుర్తి గెలక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం వెలుగు సుబ్బారావు ఆధ్వర్యంలో రామతీర్థం వద్ద ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్ వాటర్ మరియు ఉచిత నిమ్మరసం చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ప్రజలందరికీ ఉపయోగపడేలా చలివేంద్రం ఏర్పాటు చేసిన వెలుగు సుబ్బారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని వేసవి దాహాన్ని తగ్గించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ నిమ్మకాయ వాటర్ ను బాటసారులకు స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రమణయ్య, టిడిపి చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు చలపతిరావు, బొమ్మిశెట్టి కిరణ్, ఏ గిరిబాబు, కందిమల్ల గంగాధర్, జనని సత్యనారాయణ, మండవ గోపి, బుల్లాబ్బాయి, హరి, ప్రసాదరెడ్డి, రామినేని యోగయ్య, యడ్లపల్లి బ్రహ్మం, గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ పాల్గొన్నారు.

## వాహనాల దొంగ అరెస్టు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)**

వివిధ ప్రాంతాలలో వాహన దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 27 ద్విచక్ర వాహనాలు, 1.75 కేజీ గంజాయి పట్టుకొని మొత్తం విలువ 10 లక్షల రూపాయలు సొత్తును స్వాధీనం చేసుకున్నామని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన ఏడుకొండలు అనే వ్యక్తిని జిల్లాలోనూ అటు గుంటూరు జిల్లాలోనూ అనేక చోట్ల మోటార్ సైకిళ్ళు దొంగతనాలు చేస్తూ ఆ వాహనాలను వేరే వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. సోమవారం ఒకటో పట్టణ పోలీసులు భాగ్యనగర్లో శోధన చేస్తుండగా ముద్దాయి పోలీసులు చూసి పారిపోతుండగా అతనిని అరెస్ట్ చేసి విచారించగా దొంగతనం చేసిన విషయాలను వివరించారని అన్నారు. మొత్తం 27 వాహనాలు ఉన్నాయని వాహనాలు పోయిన వారు ఎవరైనా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సంప్రదించి వారి యొక్క వాహనాలు పత్రాలు తీసుకొని వచ్చి తెలియజేయాలని అన్నారు. సీసీ కెమెరాలు బిగించుకోవడం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. సిసి కెమెరాలు బిగించినందువలన ఇటీవల రెండు పెద్ద దొంగతనాలు కేసులు చేజించడం జరిగిందని గుర్తు చేశారు. అందువలన ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు బిగించుకొని మీ ఇంట్లోని విలువైన సొత్తును కాపాడుకోవాలనీ అన్నారు. దొంగతనం కేసును చేదించిన పట్టణ పట్టణ పోలీసులను ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ వై నాగరాజు, ఏఎస్ఐ సురేష్, ఎం సాయి, జి విజయ్, కానిస్టేబుల్ ఎం అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు















## చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమయిన వార్షికోత్సవ వేడుకలు





స్వామి శరణం అయ్యప్ప స్వామి శరణ ఘోషతో శ్రీ హరిహర క్షేత్రం శబరిమలను తలపించింది. మహా పడి భజన అనంతరం మాజీమంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ శ్రీ హరిహర క్షేత్రం 20 వ వార్షికోత్సవం . దేవ దేవుని ఆశీస్సులతో వార్షికోత్సవం రెండవ రోజు అనేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. దేవ దేవుని అనుగ్రహముతో విశేష పూజా కార్యక్రమాలకు అంకురార్పణ చేసినట్లు తెలిపారు. శివ కేశవులు కొలువై ఉన్న శ్రీ హరి హర క్షేత్రం 20 వ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు, రుత్వికులు ఆధ్వర్యంలో బుధవారం మహా పూర్ణాహుతి, మహా కుంభాబిషేకం, క్షేత్ర దేవతలకు అభిషేకాలు, ఉత్సవ మూర్తుల నగరోత్సవం, రాత్రి కి హరి హర శాంతి కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని క్షేత్ర దర్శనం చేసుకుని స్వామి వారి దర్శనం, ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు, ఉచిత బస్, అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# ఆటిజం కేంద్రాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి

**భవిత కేంద్రలలో మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 31)**

పి యం శ్రీ భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం) కేంద్రాన్ని త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం లో మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మాణం చేపట్టుతున్న పి యం శ్రీ భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం) ను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి యం శ్రీ భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం) కేంద్రాన్ని త్వరగా పనులు పూర్తి చేసి మే నెల మొదటి వారం లో ప్రారంభోత్సవ చేయాలని డిఈఓ ను ఆదేశించారు. భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం) కేంద్రలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలని డి ఈ ఓ ను




ఆదేశించారు. భవిత సెంటర్ ఎక్కువ మంది పిల్లలు రావడం జరుగుతుందని, ఒక మంచి కాన్సెప్ట్ తో సమగ్ర శిక్ష అభియాన్ ఇది నిర్వహించడం జరుగుతుందన్నారు. స్తోమత లేని పిల్లలు బయటికి వెళ్లి ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి ఫిజియోథెరపీ చేయించుకోలేరని అలాంటి వారందరూ ఆటిజం సెంటర్లో చేరుతున్నారని తెలిపారు. ఈ సెంటర్ ను అభివృద్ధి చేయడం ద్వారా పిల్లలకు మంచి వాతావరణం కలిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి అడ్వైజర్ గా ఉన్న రామ కమల్, డిఈఓ శ్రీనివాస్, సమగ్ర శిక్ష అభియాన్ ఈఈ నాగజ్యోతి, ఏఈ రాజేష్, భవిత సెంటర్ కోఆర్డినేటర్ జోష్ణ, హెచ్‌యం కృష్ణ, తదితరులు ఉన్నారు.





# అద్దంకి అసెంబ్లీ ఎస్సీ కానుందా?

నియోజకవర్గంగా ఉంటుందని ప్రజలు రచ్చబండలు, టీ షాపులు వద్ద చర్చించుకుంటున్నారు. ఎక్కడ చూసినా అద్దంకిలో ఇదే ప్రస్తుతం చర్చగా మారింది. మరో మూడు, నాలుగు నెలల్లో నియోజకవర్గాలు పెరిగి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి అవుతుందని ఎవరికి వారే అంచనాలు వేసుకుంటున్నారు. ఒకవేళ అద్దంకి ఎస్సీ అయితే ఆయా పార్టీల నుంచి ఎవరి పోటీ చేస్తారు అనే చర్చ ప్రజల్లో ఇప్పటినుంచే జోరుగా జరుగుతుంది. ఇది ఇలా ఉండగా మార్టూరు ప్రత్యేక నియోజకవర్గం అయితే అద్దంకి ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మార్టూరు నుంచి బరిలో ఉంటారనే ప్రచారం ప్రజల్లో జరుగుతుంది. అయితే ఇటు వైయస్సార్ పార్టీ ఇంచార్జ్‌గా ఉన్న డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌కు ఇటీవల జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జగన్ టికెట్ ప్రకటించ పోవడానికి ఇదే కారణం అని వారి పార్టీ కార్యకర్తలే వారిలో వారే ప్రశ్నలు వేసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా మరో చర్చ ప్రజల్లో జోరుగా జరుగుతుంది. గతంలో అద్దంకిలో పోటీ చేసిన సీనియర్ నాయకులైన కరణం బలరామకృష్ణమూర్తి, బాచిన చెంచు గరటయ్యలు పోటీలో ఉండాలని భావిస్తే వారు ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తారనేది ప్రజల్లో ప్రశ్నార్థకారంగా మారింది. మొత్తం మీద నియోజకవర్గాల పెంపు అద్దంకిలో చర్చకు దారితీసింది.

# ఇప్పటికే గబ్బు పట్టించారు... ఇంకా పట్టించకండి



కాలువలు శుభ్రం చేయాలని అలా ఐదు రోజుల్లో వార్డులు పూర్తవుతాయన్నారు. అనంతరం బుచ్చపాలెం, కొత్తపాలెం ప్రాంతాల్లో శుభ్రం చేయాలని సూచించారు. వాళ్ళు చెప్పారు, వీళు ళ్ళ చెప్పారంటా తాను ఇచ్చిన రూట్ మ్యాప్ కాదని పని చేస్తే సహించేది లేదన్నారు. తాను చెప్పిన మాట మాత్రమే వినాలని గట్టిగా చెప్పారు. అనంతరం సాగర్‌నీటి పైపు లైన్ లీకులు త్వరగా సరి చేయాలని మున్సిపల్ ఏఈ కి సూచించారు. అంతే కాకుండా ఇంటి పన్నులు బకాయిలు ఉన్న వారు ఎంతటి వారైనా సరే సొంత పార్టీ నేతలైనా సరే వారి ఇండ్లకు ఉన్న నీటి కుళాయి కనెక్షన్ తొలగించి ఇంటి పన్నులు వీలైనంత త్వరగా వసూలు చేసి మున్సిపాల్టీ అభివృద్ధికి సిబ్బంది పూర్తి సహకారం అందించాలని సూచించారు. శానిటేషన్ సిబ్బందిని ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తనకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ షేక్షావలి, మున్సిపల్ ఎఈ శంకర్ నాయక్, శానిటరీ మేస్త్రిలు కళ్యాణ్, ఖాదర్ భాష, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 31)

గంజాయి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. "డ్రగ్స్ వద్దు, ఈగల్ క్లబ్స్ అంటూ అధికారులు రూపొందించిన ప్రత్యేక ప్రచార బోర్డులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి విడుదల చేశారు. గంజాయి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా బాపట్లను చేయాలని కలెక్టర్ సూచించారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగాలు ఎట్టి పరిస్థితిలో జరగడానికి వీలు లేదన్నారు. మత్తు పదార్థాలను సమూలంగా అరికట్టాలన్నారు. బీహార్ ప్రాంతం నుంచి వివిధ రూపాలలో గంజాయి రవాణా అవుతుందనే అంశాలపై పోలీసు అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వీటిఅక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలన్నారు. ఈ విషయంలో పోలీస్ అధికారులు గట్టిగా పనిచేయాలని ఆదేశించారు. ఈగల్ క్లబ్స్ మాదిరిగా 100 మంది విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలలో ప్రహరీ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు, యువతలో విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకంగా వెబ్ సైట్ రూపొందించి వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. తద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. అవగాహన కార్యక్రమాలు, యువతను చైతన్య పరచడంతోనే మాదకద్రవ్యాలను నియంత్రించగలమన్నారు. మంచి సమాజ నిర్మాణం కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. బాపట్ల రైల్వే స్టేషన్ మీదుగా 120 రైళ్లు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుండగా, ఆర్ పి ఎఫ్ పోలీసులు తనిఖీలు సరిగా చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ పి ఎఫ్ పోలీసులు చురుకుగా పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. జిల్లా పోలీసుల సహకారం తీసుకుని బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు రైల్వే, బస్సు స్టేషన్లలో నిఘా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి బ్లాక్ స్పాట్ లుగా గుర్తించిన ప్రాంతాలలో విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత ప్రభావితం గాకుండా చూడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. రహదారుల ప్రమాదాలు నియంత్రణపై పోలీసు అధికారులు దృష్టి సారించాలన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు బాధ్యతతో పని చేస్తే రహదారుల ప్రమాదాలను పూర్తిగా నియంత్రించగలమన్నారు. మెరైన్ బోట్లు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. నషా ముక్త్ భారత్ లక్ష్యంతో పోలీసు అధికారులు సమర్థంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కొరకు అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు. శక్తి బృందాలు, ఈగల్ బృందాలు మరింత చురుకుగా వ్యవహరించాలన్నారు. మొదటి విడతలో చేపట్టిన అవగాహన ప్రచార కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ఇదే మాదిరిగా రెండో విడతలోను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందు కొరకు సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పూర్తిగా అరికట్టడానికి విద్యా, వైద్య ఆరోగ్యశాఖలతోపాటు ఆర్ పి ఎఫ్, రవాణా శాఖ వంటి అనుబంధ శాఖల అధికారులు తమ సహకారం అందించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సమయంలో సచివాలయాల స్థాయి వెల్ఫేర్ సెక్రెటరీ, మహిళా పోలీసులు గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాలతోనే గంజాయి, మాదకద్రవ్యాల భారిన పడకుండా ప్రజలను కాపాడవచ్చున్నారు. గంజాయి ప్రభావానికి యువత గురికాకుండా కళాశాలలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం గుర్తించిన 74 బ్లాక్ స్పాట్ లలో పోలీసుల నిఘా ఉంచామన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ఏదైనా అనుమానిత ప్రాంతాలు, వ్యక్తులు ఉన్నట్లు అధికారులు గుర్తిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిటిఓ పరంధామరెడ్డి, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, చీరాల, రేపల్లె ఆర్డీవోలు టి చంద్రశేఖర్, శ్రీదేవి, కమిటీ సభ్యులైన జిల్లా అధికారులు, డీఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై 15 రోజులకు ఒకసారి సమావేశం

## డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 31)

పట్టణంలోని గాజులపాలెం యూపి హెచ్ సి వైద్యశాల నందు వైద్యాధికారులు, సిబ్బందితో మంగళవారం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వర్లు పాల్గొని హాస్పటల్స్ యొక్క పనితీరును సమీక్షించారు. హాస్పటల్ ర్యాంకింగ్, మెటర్నల్ హెల్త్, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ వంటి అంశాల గురించి ఆయన వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా గర్భిణీ, పిల్లల వైద్య సేవలు గురించి తీసుకోవాల్సిన చర్యలు పై వివరించారు. ఇకనుండి ప్రతి 15 రోజులకు ఒకసారి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు తెలియజేశారు. వైద్య సేవలు పరంగా ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బద్దలవుతున్న వైసీపీ కంచుకోట

### పసుపుమయంగా మారుతున్న బద్దిపూడి

### ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో


### టీడీపీలో చేరిన 53 కుటుంబాలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 31)

దశాబ్దాలనుంచి కాంగ్రెస్, ఆ తరువాత వైసిపికి కంచుకోటగా నిలిచిన ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలో తెలుగుదేశం గాలి బలంగా వీస్తోంది. గత ఎన్నికలకు ముందు ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. ఎమ్మెల్యే కృషి, అభివృద్ధి పాలన చూసి ఈ 20 నెలల్లో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిపోయారు. తాజాగా మరో 53 కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం చేరికల కార్యక్రమం జరిగింది. బద్దిపూడి గ్రామానికి చెందిన గూడూరు రాజేంద్రరెడ్డి, తాటిపర్తి కృష్ణారెడ్డి, చిరే వెంకట సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కూనం మాల్యాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి, చేజర్ల శంకరరెడ్డి, గుండాల సింగారెడ్డి, బల్లికూర వెంకటేశ్వర్లు, దద్యాసి మాలకొండయ్య, శ్రీను, అన్నవరపు వెంకటేశ్వర్లు, తన్నీరు రాంబాబు, విష్ణు, తాటితోటి మాలకొండయ్య, చినమాలకొండయ్య, మంచాల కోటేశ్వరరావు, వింజమూరు ఏడుకొండలు, ఉరందూరి శ్రీహరి, నల్లబోతు తిరుపతి, పొట్లూరి రామారావు, ఆచారపు వెంకటేశ్వర్లు, మెండా ఆదెయ్య, దాసరి తిరుపతి సహా మొత్తం 53 కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత వైసిపి పాలనలో అభివృద్ధి అన్నదే చూడలేకపోయామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూర్తిగా అభివృద్ధిపై దృష్టిపెట్టిన విధానం తమకు బాగా నచ్చిందన్నారు. బద్దిపూడితోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఇంటూరి మార్క్ పాలన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి నాగేశ్వరరావు గెలుపు కోసం కష్టపడతామని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలకతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. బద్దిపూడి గ్రామస్తులు తనపై చూపిస్తున్న అభిమానాన్ని మరచిపోనని, కొత్తగా పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం తప్పక ఉంటాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బద్దిపూడిలో పసుపు జెండా ఎగరాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కూనం బ్రహ్మానంద రెడ్డి, ఇతర నాయకులు తెల్లబాటి ఆదినారాయణ, గూడూరు రాజేంద్రరెడ్డి, బండి తిరుపతిరెడ్డి, దమ్ము రవికుమార్, కూనం తాతిరెడ్డి, చేజర్ల సందీప్‌రెడ్డి, తాటితోటి శ్రీనివాసులు, తన్నీరు అంకమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



# నర్సింగ్ వృత్తిలోకి రావడమే సేవా గుణానికి నిదర్శనం

## జిజి హెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

నర్సింగ్ వృత్తి లోకి రావడమే మీ లోని సేవా గుణానికి నిదర్శనం అని, వృత్తి పరమైన విజ్ఞానం నిబద్ధత నర్సింగ్ వృత్తి లో ఉన్న వారికీ అవసరం అని, నర్సింగ్ రంగంలో కేరళ తరహాలో మంచి పేరు మన రాష్ట్రం తెచ్చుకోవాలని జిజి హెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు అన్నారు. జనరల్ నర్సింగ్, మిడ్ వైఫరీ నర్సింగ్ విద్యార్థులనుద్దేశించి మొదట ఏడాది జనరల్ నర్సింగ్ అండ్ మిడ్విఫరీ, 9 జీఎన్ఎం విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. నర్సింగ్ స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ సుజాతరాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లాంప్ లైటింగ్, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య మాట్లాడుతూ అన్ని విద్యలలో వైద్య విద్య ప్రధానం అని , నర్సింగ్ సేవలే ఆసుపత్రులకు, డాక్టర్‌కు పేరు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌రెడ్డి, నర్సింగ్ సూపరెంటెండెంట్ జయలలిత, ఏఆర్ఎంవో డాక్టర్ సునీల్ గవాస్కర్, నర్సింగ్ స్కూల్ ఫ్యాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ఇంటర్న్‌షిప్ పూర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, ఒంగోలులో ఎంఎస్సీ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు అమృతపాణి సంధ్య , స్వర్ణ అంజలి కుమారి వారు గోవాలోని ప్రముఖ పరిశోధనా సంస్థ సీఎస్ఐఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ లో తమ ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా విశ్వవిద్యాలయం తరఫున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు పరిశోధనా దిశగా మరింత ముందుకు సాగుతారని తెలిపారు. వారి సాధన విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మల మణి , డీన్-అకాడమిక్స్ ప్రొఫెసర్ రాజమోహన్, డీన్-స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ భారతి దేవి, కెమిస్ట్రీ విభాగాధిపతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరి బాబు, అలాగే కెమిస్ట్రీ విభాగానికి చెందిన అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకుంటూ సీఎస్ఐఆర్ ఎన్ఐవోలో పొందిన శిక్షణ తమ భవిష్యత్ పరిశోధనలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విజయంతో ఇతర విద్యార్థులు కూడా పరిశోధన రంగంలో ముందుకు రావాలని అధ్యాపకులు ఆకాంక్షించారు.

# బస్సు ప్రమాద బాధితులను కాపాడిన పోలీసు సిబ్బందికి సన్మానం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 31)

మార్కాపురం ఇటీవల కాలంలో రాయవరం బస్సు ప్రమాద దుర్ఘటనలో ఎంతో సమయస్ఫూర్తితో బాధితులను కాపాడిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, గ్రామీణ ఎస్ఐ వేమన, ఏఎస్ఐ లక్ష్మీ రంగయ్య, ఫైర్ హౌస్ ఆఫీసర్ రామకృష్ణ, ఫైర్ సిబ్బంది చిరంజీవి లను రాయవరం చెరువు కట్ట దగ్గర వెలసిన భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసారు. అనంతరం అధికారులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించిన శుభాభినందనలు తెలిపారు. రాయవరం గ్రామ ప్రజలు బస్సు దుర్ఘటనలో ఎంతో శ్రమించి క్షతగాత్రులను కాపాడిన మాజీ సైనికుడు సానంగుల వెంకటేశ్వర్లుకు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోలమారి రామచంద్రారెడ్డి, కంది రామకృష్ణారెడ్డి, కంచర్ల రవికుమార్ గౌడ్, తమ్మిశెట్టి పందరి, దేవుండ్ల బాలయ్య, ఉప్పు గాలయ్య, తమ్మిశెట్టి ఆంజనేయులు, దేవుండ్ల మల్లయ్య, పొందుగుల నాగిరెడ్డి, కందుకూరు బోరయ్య, కందుకూరి సోమయ్య, సింగారెడ్డి, వెంకటరెడ్డి నాలి, పెద్దన్న, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ ఇమాంస, సయ్యద్ మౌలాలి, దేవుండ్ల కొండయ్య, తమ్మిశెట్టి చంద్ర, గోపి, కుంచాల వెంకటయ్య, తమ్మిశెట్టి చిన్న, ఓర్చు నాగరాజు, గాయం సుబ్బరామిరెడ్డి, గాయం వెంకటకృష్ణరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ల బాలు, మాజీ సర్పంచ్ అడివియ్య, ఇమ్మడి కాశీవిశ్వనాథ్, ముల్లపాటి మురళి, అద్దంకి శ్రీరామ్, కుంచాల వెంకటేశ్వర్లు, సానంగుల వెంకట రవికుమార్, మల్లెల నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెం కేజీబీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన ఎమ్మెల్యే ఇంటూరి

### రూముల్లో అపరిశుభ్రం

ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

హాస్టల్ గదులు, భోజనాల పరిశీలన

ప్రిన్సిపల్ కు సూచనలు







(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, మార్చి 31)

మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ విద్యాలయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టల్ రూములు, బాత్రూములు, వంటగది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులను అడిగి, హాస్టల్ లో వసతులు గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాత్రూములలో నీళ్ళ నిలిచి ఉండడాన్ని ఎమ్మెల్యే చూశారు. అక్కడి నుంచి వచ్చే మురుగునీరు క్లాస్ రూముల పక్కన నిల్వ ఉండడాన్ని గమనించారు. 7ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు అసౌకర్యంగా ఉంటుందని, ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. అలాగే హాస్టల్ రూమ్స్ లో పేరుకుపోయిన చెత్తను చూసిన ఎమ్మెల్యే గారు... మరోసారి ఇలా కనిపిస్తే చర్యలు తీసుకుంటానని గట్టిగా మందలించారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా ఆయన పరిశీలించి, మెనూ తప్పక పాటించాలని సూచించారు. విద్యార్థినిలు ఇబ్బంది పడకుండా వరండాలో ఫ్లోరింగ్ ఎత్తు పెంచాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, సోమినేని మాల్యాద్రి, పరిటాల శివ తదితరులు ఉన్నారు.

## రెడ్‌క్రాస్ జాతీయ అవార్డు శ్రీమన్నారాయణకు రావడం అభినందనీయం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



(షణ్ముఖవెలుగు, బాపట్ల, మార్చి 31)

రెడ్ క్రాస్ జాతీయ అవార్డు బాపట్ల జిల్లా వాసి శ్రీమన్నారాయణకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ కౌన్సిలర్ గా అవార్డు పొందిన శ్రీమన్నారాయణను జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర బృందానికి ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో మార్చి 25 నుండి 29 వరకు జరిగిన అంతర్రాష్ట్ర జూనియర్ రెడ్ క్రాస్ స్టడీ కం ట్రైనింగ్ క్యాంపు జరగ్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బృందానికి బాపట్ల జిల్లాకు చెందిన పిన్నిబోయిన శ్రీమన్నారాయణ కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహించారన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన రెడ్ క్రాస్ బృందాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించాయన్నారు. ఏపీకి ఉత్తమ కౌన్సిలర్ అవార్డును ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు రెండు వందలకు పైగా ప్రతినిధులు ఈ శిక్షణ శిబిరానికి హాజరయ్యారన్నారు. ప్రకృతి విపత్తుల నిర్వహణ, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ , సైబర్ సెక్యూరిటీ ట్రైనింగ్, జాతీయ సమగ్రత వంటి అంశాలలో శిక్షణలు ఇచ్చారన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరచిన ఉత్తమ కౌన్సిలర్ గా గుర్తించి రెడ్ క్రాస్ జాతీయ అవార్డును ప్రదానం చేసిందన్నారు. జిల్లాకు మంచి అవార్డు రావడం శుభ పరిణామన్నారు. శ్రీమన్నారాయణ కనపర్చిన ప్రతిభను ప్రశంసించారు. మున్ముందు మరిన్ని అవార్డులు బాపట్ల జిల్లాకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బిఎస్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి రెవెన్యూ డివిజన్ అభివృద్ధిపరంగా ముందుకు పయనించాలి

## కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 31)

నూతనంగా ఏర్పడిన అద్దంకి రెవెన్యూ డివిజన్ కూడా అభివృద్ధిపరంగా వేగంగా ముందుకు పయనించాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ విషయంపై మరింత దృష్టి సారించి సమన్వయంతో పని చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. డివిజన్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు, రెవిన్యూ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం అద్దంకి ఆర్డిఓ కార్యాలయంలో కలెక్టర్ పి రాజాబాబు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

**నిర్లక్ష్యాన్ని సహించను**

ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి అధికారులు స్థానికంగా నివాసం ఉంటూ, ప్రతిరోజూ ఉదయం పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పనులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. తాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహిస్తున్న తీరును రోజుకు ఒక గ్రామం చొప్పున పరిశీలించాలని స్పష్టం చేశారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, చేతిపంపులకు, కుళాయిలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడం, భూగర్భ నీటిమట్టం పెంచడం వంటి పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. ఆయా విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐ.వి.ఆర్.ఎస్. సర్వేలో ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా అధికారుల పనితీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు వచ్చే మూడు నెలల కాలాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని చెప్పారు.

**ప్రత్యేక ప్రణాళిక అవసరం**

ఎరువులు, రసాయనాల వినియోగాన్ని తగ్గించి పంట దిగుబడులు పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. దీనికోసం వచ్చే మూడు నెలల కాలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. ‘ రైతన్నా మీకోసం ‘ కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించడం, పంటల మార్పిడి దిశగా వారిని ప్రోత్సహించటం వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. వారానికి మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన స్పష్టం చేశారు. మండలాల వారీగా నెలకొన్న పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

**ప్రజల్లో సంతృప్తి పెరగాలి**

ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వెబ్ ల్యాండ్, మ్యుటేషన్, 22(ఏ), ‘ ఇతరములు ’ వంటి రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని చెప్పారు. రెవిన్యూ క్లినిక్, ‘ మీకోసం ’ కార్యక్రమాల్లో వస్తున్న అర్జీలను పునరావృతం కాకుండా సహేతుకంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మరిన్ని సమస్యలు తలెత్తకుండా ఎండార్స్ మెంట్ స్పష్టంగా ఉండాలన్నారు. ఈ డివిజన్ లోని 22(ఏ) భూముల సమస్యను సత్వరం పరిష్కరించేలా క్షేత్రస్థాయిలో తాను విస్తృతంగా పర్యటిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీవో జాన్సన్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సువార్తమ్మ, ఏడీఏలు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, ఎంఏవోలు, ఏపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నప్పటి నుండి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

## ఎంపీడీవో అబ్దుల్ ఖాదర్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 31)

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు గొప్ప విద్యా స్థితిలో ఉన్నారని, చిన్నప్పటినుండే పోటీ తత్వాన్ని అలవర్చుకొని గొప్ప విద్యావంతులుగా ఎదగాలని కనిగిరి ఎంపీడీవో షేక్ అబ్దుల్ ఖాదర్ గారు అన్నారు. కనిగిరి మండలం జి ఎఫ్ ఎల్ ఎన్ మండల స్థాయి మెరిట్ టెస్ట్ ను స్థానిక కనిగిరి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డివి సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటు పిల్లలు మంచి జ్ఞాన సంపద కలిగి ఉన్నారని ఆయన అన్నారు. మరొక ఎంఈఓ గారైన యు వి నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, ఇలాంటి మెరిట్ టెస్ట్ లు పిల్లలలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. కనిగిరి మండల స్థాయిలో జరిగిన పోటీలలో ఒకటవ తరగతిలో ఎంపీపీ ఎస్ దిరిశవంచ విద్యార్థిని ఎన్ భవాని, రెండవ తరగతిలో ఎంపీపీ ఎస్ చల్లగిరిగిల న్యూ విద్యార్థి వి ఏలియేసర్, మూడవ తరగతిలో ఎంపీపీ ఎస్ చింతలపాలెం జనరల్ విద్యార్థి షేక్ షాహిన, నాలుగో తరగతిలో ఎంపీపీ ఎస్ పాలూరువారిపల్లి విద్యార్థిని జీ వెంకట నారి, ఐదవ తరగతిలో ఎంపీపీ ఎస్ దేవాంగ నగర్ విద్యార్థిని వి జెనీష లు మొదటి బహుమతులు గెలుపొంది, త్వరలో జిల్లాస్థాయిలో మార్కాపురంలో జరిగే జి ఎఫ్ ఎల్ ఎన్ మెరిట్ టెస్ట్ కు కనిగిరి మండలం నుంచి అర్హత సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీడీవో మల్లికార్జున్, మానవతా సంస్థ సభ్యులు, దాతలు, మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్ఎంపీలు, తల్లిదండ్రులు, మండలం నుంచి 37 మంది పిల్లలు పాల్గొన్నారు.






## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ముగ్గురికి గాయాలు





(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 31)

కనిగిరి మండలంలోని నేలటూరు గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి నాగరాజు సోమవారం మధ్యాహ్నం తన భార్య నారాయణమ్మ, పిల్లలు అనన్యకృష్ణ, రిత్విక్ రాము లను తీసుకుని అశోక్ లేలాండ్ వాహనంలో ఇంటి సామాన్లతో అదే వాహనంలో క్యాబిన్‌లో కూర్చుని తన స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలో ఎన్‌హెచ్ 565 మీద పామూరు మండలం తిరగల దిన్నె గ్రామం వద్ద టైర్ పంచరయి రోడ్డు మార్జిన్‌లో ఆగివున్న లారీని నాగరాజు వాళ్ళు ప్రయాణిస్తున్న గల వాహనం దాని డ్రైవర్ మహేంద్ర అను వ్యక్తి అతివేగంగా వచ్చి గుద్దడంతో లోపల క్యాబిన్‌లో కూర్చున్న నాగరాజు, భార్య, పిల్లలకు రక్త గాయాలు కాగా నారాయణమ్మ చికిత్స పొందుతూ మృతి చెందింది. నాగరాజు కుమారుడు రిత్విక రామును మెరుగైన చికిత్స కొరకు ఒంగోలులోని వెంకటరమణ హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దోమల నివారించే యంత్రాలు అందజేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

నగరపాలక సంస్థకు దోమల నివారించే యంత్రాలు, అన్నా క్యాంటీలకు హీట్ వాషింగ్, మిషన్లు టీడీపీ లీడర్స్ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు చేతుల మీదుగా నగరపాలక సంస్థకు అందజేసారు. విలువ ఎంత అనేదానికన్నా ఎంత ఉపయోగపడుతుంది అనేదే ముఖ్యంగా భావించి దాతలు ముందుకు వచ్చి నగరపాల సంస్థకు పరికరాల అందించటం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు నగరపాలక సంస్థకు దోమల యంత్రాలు, అన్నా క్యాంటీలకు హీట్ వాషింగ్, మిషన్లు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి ఒంగోలు నగరపాల సంస్థకు అవసరమైనటువంటి పరికరాలు అందించాలని ఉద్దేశంతో నాలుగు అన్న క్యాంటీన్లకు హిట్ వాష్ మిషన్లు, పాగింజ ద్వారా కూడా నగరంలో దోమల నివారణ కావట్లేదని అందుకని మాన్యువల్ గా స్ప్రే చేపిస్తే కొంత దోమలు తగ్గుతాయని ఉద్దేశంతో 27 మిషన్లను ఒంగోలు నగరపాలక సంస్థ పారిశుద్ధ విభాగానికి అందించడం జరిగిందని అన్నారు. చేయి చేయి కలిపితేనే ఒక విజయాన్ని సాధించవచ్చు అందుకోసం దాతలు ముందుకు వచ్చి నగరంలో ఎలాంటి సమస్యలున్నాయి ఏ సమస్య పరిష్కారానికి ఏమి అవసరమో తెలుసుకొని సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాల సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఏఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, 24వ డివిజన్ అధ్యక్షులు గుంటూరు రాంబాబు, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, గోగినేని రామారావు, గొల్లపూడి బాబురావు,కాశీ రావు, రావుల పద్మజ, అనురాధ, సునీత, లావణ్య, సుజాత, నిడమానూరి పావని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# భక్తి ప్రపత్తులతో రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 31)



ప్రకృతి ఒడిలో, అటవీ ప్రాంతం మధ్య కొలువై ఉన్న పుణ్యక్షేత్రం శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీల్లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ వేడుకలను, కనివిని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నడుం బిగించారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజుతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా ఎమ్మెల్యే, ఎస్పీ కలిసి కలియుగ దైవం శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల కోసం జరుగుతున్న చలువ పందిళ్లు, క్యూ లైన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. భోజన సౌకర్యం, భక్తుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి చోటా మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని సూచించారు. అటవీ మార్గంలో ట్రాఫిక్ జాం కాకుండా, భక్తుల వాహనాలకు ఆటంకం కలగకుండా ఎస్పీ పోలీస్ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. అటవీ ప్రాంతం కావడంతో పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఉంచి, భక్తులకు భద్రత కల్పించనుంది. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు ఈ బ్రహ్మోత్సవాలను కేవలం నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా ఆధ్యాత్మిక చింతనతో ప్లాన్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులను, ప్రముఖ నాయకులను, ఉన్నత అధికారులను ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. నెమలిగుండ్ల క్షేత్రం యొక్క వైభవాన్ని రాష్ట్రం నలుమూలలకు చాటిచెప్పేందుకు ఆయన చూపిస్తున్న చొరవ పై భక్తజనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. “భక్తుల సౌకర్యమే మా ప్రథమ ప్రాధాన్యత. స్వామివారి కృపతో బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరుగుతాయి. భక్తులు భారీగా తరలివచ్చి రంగనాయక స్వామి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు భక్తజనులందరిని ఆహ్వానించారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా, భక్తి పారవశ్యం వెల్లివిరిసేలా సాగనున్న ఈ నాలుగు రోజుల వేడుకలకు నెమలిగుండ్ల క్షేత్రం ముస్తాబవుతోంది. ఈ కార్యక్రమంలో పోలీస్ యంత్రాంగం, ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.







# రెవెన్యూ అధికారులు బాధ్యతగా నిబంధనల ప్రకారం పని చేయాలి

## నిషేధిత జాబితాలో పొరపాటున చేర్చబడిన భూములను గుర్తించి, సరైన ఆధారాలతో త్వరితంగా తొలగించే చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 31)






22ఏ నిషేధిత భూముల జాబితాలో పెండింగ్ ఉన్న కేసులను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోదకుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ విసి హాల్ నందు 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించే ప్రక్రియపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 22 ఏ నిషేధిత భూముల జాబితా లో పెండింగ్ ఉన్న కేసులను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు. నిషేధిత జాబితాలో పొరపాటున చేర్చబడిన భూములను గుర్తించి, సరైన ఆధారాలతో త్వరితంగా తొలగించే చర్యలు చేపట్టాలి. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించడం, భూమి యజమానులకు హక్కు కల్పించాలన్నారు. గతేడాది జూన్ నుంచి ఇప్పటి వరకు 410 అర్జీలు వచ్చాయన్నారు. అందులో 44 అర్జీలకు సంబంధించిన భూములను తొలగించి, భూమి యజమానులకు యాజమాన్య హక్కు కల్పించామన్నారు. ఇ-భూమి, వెబ్ ల్యాండ్, వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రెవిన్యూ దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు వందలాది ఎకరాల భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించామన్నారు. గత ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం పరిష్కరిస్తున్నామన్నారు. దశలవారీగా 22ఏ సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు. వారంలో రెండు పర్యాయాలు జిల్లా స్థాయి కమిటీ సమావేశమై పరిశీలన, విచారణ చేపట్టాలని ప్రజలు చేసుకుంటున్నామన్నారు. రెవెన్యూ అధికారులు బాధ్యతతో నిబంధనలను అనుసరించి పక్కాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందనే విషయంగుర్తుంచుకోవాలన్నారు. మీకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. మండలాల వారిగా ఉన్న సమస్యల పై చర్చించారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ఇంకా కొన్ని మండలాలలో పూర్వ జిల్లాలు అయినటువంటి గుంటూరు, ప్రకాశం జిల్లాల పేర్లు ఉన్నాయని వెంటనే తొలగించి బాపట్ల జిల్లా పేరు రాయాలని మండల తహశీల్దార్లును ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, చీరాల, బాపట్ల ఆర్డీఓలు చంద్రశేఖర్, బి శ్రీదేవి, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 16న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కరపత్రం విడుదల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)



క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారికి రాజ్యాంగబద్ధంగా అందాల్సిన ఎస్సీ హోదాను కల్పించాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం ఒంగోలులోని అంబేద్కర్ గ్రంథాలయం నందు దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ... “ప్రార్థన చెయ్యాలి, ప్రయత్నం చేయాలి, పోరాటం చేయాలి” అనే నినాదంతో దళితుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. చర్చికి వెళ్లే దళితులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయడం వారి ప్రాథమిక హక్కు అని, ఈ విషయంలోప్రభుత్వం జాప్యం చేయకూడదని డిమాండ్ చేశారు. కార్యచరణ: తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఏప్రిల్ 16 ఉదయం 11 గంటలకు ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ పోరాటంలో జిల్లాలోని దళిత, క్రైస్తవ సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ డిమాండ్లు: చర్చికి వెళ్లే షెడ్యూల్డ్ కులాల వారికి తక్షణమే ఎస్సీ హోదా కల్పించాలి. దళితులపై జరుగుతున్న వివక్షను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్ స్వర్ణ ధనరాజ్, పాస్టర్ కాకుమాను ఏసుదాసు, చినిగే రాజశేఖర్, కొమ్ము శామ్యూల్, వివేక్ బాబు, సురేంద్ర పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 31)

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యంగా అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ నిర్వహణపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. మంగళవారం ఆయన ఈ బస్టాండు ప్రాంగణాన్ని పరిశీలించారు. ఇందులోని పార్కింగ్, వాణిజ్య దుకాణాలు, టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. టాయిలెట్ల సంఖ్యను పెంచాలని, దుకాణాల నిర్వహణలో క్రమ పద్ధతి ఉండాలని, నిర్ణీత ధరలకు మించి వస్తువులను విక్రయించకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు. కాగా, ఆర్టీసీ ఆర్ఎం జి.సత్యనారాయణ వీటికి సంబంధించిన వివరాలను కలెక్టరుకు వివరించారు. ఈ ప్రాంగణంలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ ప్రతిపాదనలు త్వరగా ఆమోదం పొందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్మోహన్ రావు, సూపర్వైజర్ ఫణి కుమార్, ఆర్డీవో జాన్సన్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, తహసిల్దార్ చరణ్, ఇతర అధికారులు ఉన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలలో మహేంద్రనాథ్







(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మార్చి 31)

మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో కటారిపాలెం నందు మంగళవారం 22 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ పాల్గొని రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. తొలుత టిడిపి అధ్యక్షులు, యువ నాయకులు కీర్తిపూర్ణ తన అనుచరులతో మహేంద్ర నాథ్ కు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో గ్రామాలలో చేసిన అభివృద్ధి పనుల గురించి కీర్తిపూర్ణ మహేంద్రనాథ్ కు వివరించారు. అనంతరం మహేంద్ర నాథ్ మాట్లాడుతూ వైసిపి హయాంలో గ్రామాలలో రోడ్లకు తట్ట మట్టి కూడా వేయలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మహేంద్ర నాథ్ పలువురు ప్రజలతో మాట్లాడి వారి కష్టసుఖాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న తామందరూ ఉన్నామని ఎవరు అధైర్యపడవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సత్తా చాటి
## జిల్లా స్థాయి జిఎఫ్ఎల్ఎన్ పోటీలకు ఎంపిక




(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 31)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మండల స్థాయి జిఎఫ్ఎల్ఎన్ ప్రతిభా పరీక్షను పలువురు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మంగళవారం పకడ్బందీగా నిర్వహించారు. గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసి న్యూమరసి 75 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, విద్యార్థుల సామర్థ్యాల కొలమానంగా నిర్వహించిన ప్రతిభా పోటీల్లో క్లస్టర్ స్థాయిలో విజేతలైన విద్యార్థులందరూ పాల్గొనగా, 1వ తరగతి నుండి సిఆర్ రావిపాడు పాఠశాల విద్యార్థిని ఎ.విష్ణుప్రియ, 2వ తరగతి ఎన్ఆర్.తురిమెళ్ల పాఠశాల విద్యార్థిని జి. ఆకాంక్ష, 3వ తరగతి కంభం పార్కు వీధి పాఠశాల విద్యార్థి ఎ.వేదాన్ష్, 4, 5 తరగతుల నుండి ఎంఆర్ జంగంగుంట్ల పాఠశాల విద్యార్థులు ఎ. అంబేద్కర్, కె.రిషితా రెడ్డి మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవోలు, టి.అబ్దుల్ సత్తార్, టి.శ్రీనివాసులు, క్లస్టర్ చైర్మన్ గని. వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, బహుమతులను, ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు,సిఆర్పీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో
## మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 31)



విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) ఏప్రిల్ 1న అద్దంకి మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు పేరాయపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో పాటు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.30కు మోదేపల్లి, 11.30కు కుంకుబాడు గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు, సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.30కు తిమ్మాయపాలెంలో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని, 1 గంటకు అద్దంకిలోని ఎస్వీ కన్వెన్షన్‌లో నిర్వహించే సమావేశానికి హాజరవుతారు.

## వృద్ధులకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించండి
### కమిషనర్‌కు పీవీ శేషయ్య విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 31)

కనిగిరి గార్లపేట రోడ్డు నందలి వృద్ధుల ఆశ్రమంలో సుమారు 20 మంది దాకా వృద్ధులు ఉంటున్నారు. వారికి వయసు రీత్యా వచ్చే అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ప్రధానంగా బిపి, షుగర్, తల తిరగడం, మలబద్ధకం, విరేచనాలు లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వారు కనిగిరి ఏరియా హాస్పిటల్ కి రావాలంటే ఆటోలో రావాలి. చార్జీల సమస్య , సహాయకుల సమస్య ఉన్నది. ఈ సమస్యను గత మున్సిపల్ కమిషనర్ నారాయణరావు గారి దృష్టికి తీసుకువెళ్లగా, సమస్య ప్రాధాన్యతను గుర్తించి,2023 లో ప్రతి 15 రోజులకు ఒకసారి సచివాలయం నందలి వైద్య సిబ్బందితో వృద్ధుల ఆశ్రమం లోనే వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేయించడం జరిగింది. తిరిగి ఇదే ఆనవాయితీని కొనసాగించి, వృద్ధులకు తోడ్పడవలసిందిగా కమిషనర్ పి శ్రీధర్‌ని సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పివి శేషయ్య స్వయంగా కలిసి కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ బాధ్యతను తాము తీసుకుంటామని, వృద్ధులకు వృద్ధాశ్రమంలోనే సచివాలయం సిబ్బంది ద్వారా రెగ్యులర్‌గా ఆరోగ్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధించిన ఎస్ఎస్ఎన్ విద్యార్థులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

స్థానిక మంగమూరు రోడ్డు లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో స్కైక్వాడ్ రేడియేంట్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేసెమెంట్‌లో 18 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కాలేజీ చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి తెలియచేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 40 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ కాలేజీ లో చేరి ఫైనల్ ఇయర్ లో ఉన్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రవీందర్, నితిన్ , కాలేజీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 31)

స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, వలేటివారిపాలెం ఎంపీడీవో కార్యాలయం వద్ద.. చెత్త తరలింపు వాహనాలను పంపిణీ చేసారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. మండలంలోని శాఖవరం, వలేటివారిపాలెం, పోకూరు పంచాయతీలకు ట్రాక్టర్ ట్రక్కులు, 13 పంచాయతీలకు 14 ఆటోరిక్షాలను అందజేశారు. అలాగే చెత్తకు బదులుగా చిల్లర సరుకులు అందించే స్వచ్ఛరథాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. పారిశుద్ధ్య సిబ్బంది వాహనాలను సక్రమంగా వినియోగిస్తూ... ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాలను చెత్తరహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నదే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు సక్రమంగా విడుదల చేస్తుందన్నారు. జగన్ పాలనలో ఏ పనిచేయాలన్నా డబ్బులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం పంచాయతీ ఖాతాల్లో నిధులు దండిగా ఉన్నాయని, రోడ్లు, త్రాగునీరు, స్మశానాల అభివృద్ధి లాంటి మౌలిక వసతులకోసం ఖర్చుచేయాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గారు... ఇకనైనా పనితీరు మార్చుకోవాలని



హెచ్చరించారు. సక్రమంగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. రెవిన్యూలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు... ప్రజలనుంచి అర్జీలు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చివరగా ఎమ్మెల్యే గారు స్వయంగా ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఎంపీడీవో శంకరరావు, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన రావు, స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవులు, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, సర్పంచ్ సాదు శ్రీలత, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గ్రామ పెద్దలు దివి మోహన్ దాస్, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, కాకుమాని హర్ష, తిరుపతయ్య, కొంకా రమేష్, వలేటి మధు, అంజయ్య, ఖాజావలి, నాయబ్ రసూల్, కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, ప్రగడ శ్రీను, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెంజిమన్, చెరువుపల్లి మాల్యాద్రి, వీరయ్య శిఖామణి, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజాప్రతినిధులపై దుష్ప్రచారం దిగజారిన చర్య
### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మిరియం శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

ఒంగోలు లోని ఎంసీఏ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధుల పై కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కావాలనే నకిలీ, దుష్ప్రచారం చేయడం అత్యంత దిగజారిన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కొన్ని రోజులుగా జీదా మస్తాన్‌రావ్ (రాజ్యసభ సభ్యులు), పుట్టా మహేష్ కుమార్ (ఏలూరు యం.పి), జంగా కృష్ణమూర్తి (టీటీడీ బోర్డు మెంబర్), కొలికిపూడి శ్రీనివాసరావు (తిరుపూరు యం.యల్.ఏ) వంటి వెనుకబడిన వర్గాలకు చెందిన గౌరవనీయ నాయకులపై న్యాయాధారాలు లేని ఆరోపణలు, అసత్య కథనాలు ప్రచారం చేయడం పూర్తిగా అవిశ్వసనీయమైనది, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైనదనీ, తమ ప్రాంతంలో ఉన్న మస్త్యకారులకు బీదా మస్తాన్‌రావు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారితో అవినాభావ సంబంధాలు కలిగి ఉంటారని అటువంటి మస్తాన్‌రావు కి మత్స్యకారులకు విభేదాలు సృష్టించాలని కొన్ని దుష్ట శక్తులు ఆయన పై కుట్ర పన్నారని, యువకుడిగా రాజకీయాల్లోకి వచ్చి తక్కువ టైమ్ లోనే ఏలూరు ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్న ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ మీద కూడా కుట్ర పన్ని అతనిని బలహీనపరచాలని చూస్తున్నారని, తిరుమలకొండ మీద అనేక అగ్రకుల నాయకులకు కాటేజీలు ఉన్నా ఒక బీసీ వ్యక్తి పేరుతో ఉండకూడదని జంగా కృష్ణమూర్తి మీద కూడా అగ్రకుల మీడియా అసత్య ప్రచారాలు చేసిందని, ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఒక ఎమ్మెల్యే గా తన నియోజకవర్గంలో స్వతంత్రంగా పనిచేసే పరిస్థితి లేదని, ఈ నాయకులు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి తమ సేవలను అందిస్తున్నారని అటువంటి నాయకులపై వ్యక్తిగత దురుద్దేశంతో దుష్ప్రచారం చేయడం, సామాజికంగా వెనుకబడిన వర్గాలపై దాడిగా మేము భావిస్తున్నాము. 139 బీసీ కులాల జేఏసీ తరఫున మేము స్పష్టంగా చెప్పేదేమిటంటే.. ఇటువంటి అసత్య ప్రచారం వెంటనే ఆపాలి. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేయొద్దు. బీసీ వర్గాలను అవమానించే ప్రయత్నాలను మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. ఈ కుట్రల వెనుక ఉన్నవారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత సంస్థలను మేము అధికారికంగా డిమాండ్ చేస్తున్నాము. బీసీ సమాజంపై దాడి అంటే 139 బీసీ కులాలపై దాడిగా పరిగణిస్తామన్నారు. మా సమాజం, మా నాయకుల గౌరవాన్ని కాపాడేందుకు అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు కూడా దిగడానికి సిద్ధంగా ఉన్నామని మిరియం శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా హరి, కొల్లిబోయిన నాగేశ్వరరావు, తెల్లపాటి కృష్ణ, అజయ్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

## ఖేలో ఇండియా గేమ్స్‌లో వెండి పతకం ప్రేమ్ సాగర్‌కు సత్కారం

(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 31)

వెయిట్‌లిఫ్టింగ్‌లో వెండి పతకం సాధించిన ప్రేమ్ సాగర్‌ను చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య, యువ నాయకుడు శ్రీ మద్దులూరి గౌరీ అమర్నాథ్ సత్కరించి అభినందించారు. చీరాల నియోజకవర్గ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు స్వాతి కుమారుడు ప్రేమ్ సాగర్, చండీగఢ్‌లోని రాయిపూర్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్‌లో 88 కేజీల విభాగంలో 270 కేజీలు ఎత్తి వెండి పతకం కైవసం చేసుకున్నాడు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు తొలి పతకం అందించిన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కోచ్ మాణిక్యాలరావు సేవలను అభినందించారు. ప్రేమ్ సాగర్ తండ్రి దేవరకొండ ప్రవీణ్ కుమార్ బ్యాంక్ ఆఫ్ బరోడాలో విధులు నిర్వర్తిస్తూ వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు టెక్నికల్ అధికారిగా సేవలందిస్తున్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐలకు సత్కారం
### కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలి
### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన దర్శి ట్రాఫిక్ ఎస్ఐ షేక్ గౌస్ బాషా, జిల్లా కమ్యూనికేషన్ ఎస్ఐ డి చిన్నబాబు లను మంగళవారం ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరిస్తూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు, కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడం ఆనందదాయకమని తెలిపారు. పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో బాధ్యతాయుతంగా జిల్లా పోలీసు శాఖకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. వారి యొక్క సర్వీస్ లో రివార్డ్స్, పతకాలు, గుడ్ సర్వీస్ పొందియున్నారు. ఏటువంటి రిమార్కులు లేకుండా సుదీర్ఘ కాలం పోలీసుశాఖకు సేవలందించడం అభినందనీయమన్నారు. పోలీసు ఉద్యోగంలో సేవలందించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ తరఫున ధన్యవాదాలు తెలిపారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీసు శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎఆర్ ఎస్ఐ తిరుపతిస్వామి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బేస్తవారపేట, కంభం పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ

**సిబ్బంది పని తీరుపై ఆరా**
**పెండింగ్ కేసుల పై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి**
**నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**
**విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలు తగ్గుముఖం**
**క్రికెట్ బెట్టింగ్ అరికట్టడంపై కట్టుదిట్టమైన చర్యలు జిల్లా ఎస్పీ**



(షణ్ముఖ వెలుగు, కంభం, బేస్తవారిపేట, మార్చి 31)
పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం, బేస్తవారపేట పోలీస్ స్టేషన్ లను మంగళవారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్, తదితర అంశాలను పరిశీలించారు. కంభం పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్ 112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు భద్రతపై జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో శారీరక నేరాలు, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా ప్రతిరోజూ వాహనాలను తనిఖీ చేస్తున్నామని, ముఖ్యంగా బస్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటి ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్స్, ఎగ్జిట్ డోర్స్, డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, బస్సులో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గుర్తించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకి తెలియజేసి తగిన చర్యలు తీసుకొని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రయాణికులు డ్రైవర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు, ప్రజలకు సూచించారు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన అరుగురిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు, మరికొందరికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, క్రికెట్‌ను వినోదం కోసమే ఆస్వాదించాలని సూచిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి నాగరాజు, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్ బి ఇన్స్‌పెక్టర్ దేవ ప్రభాకర్, కంభం సీఐ కె మల్లికార్జున్‌రావు, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రరెడ్డి, కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.








## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**కలెక్టర్ విజయ సునీతను రంగనాయక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)
గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మంగళవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ఎం విజయ సునీత ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆమెకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలు, అభివృద్ధి పనులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయడంపై చర్చించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన కలెక్టర్, నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం...**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాచర్ల మండలం, జేపీ చెరువు పంచాయతీ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌ను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీలలో ఈ ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయని వివరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కోరారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ మరియు రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్‌కు విన్నవించారు.

## పార్టీ సభ్యత్వం కలిగి మృతి చెందిన మురళి కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)
తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి మృతి చెందిన మురళి కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన 5వ డివిజన్ గోపాల నగరంకి చెందిన గొల్లప్రోలు మురళి ఇటీవల మృతి చెందడం జరిగిందని, టిడిపి జిల్లా కార్యాలయంలో మురళి భార్య రవణమ్మకు పార్టీ తరపు నుంచి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించారు. కుటుంబాన్ని ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, దామచర్ల జనార్దన్‌రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, ఆవుల శ్రీను, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు జిఎఫ్ఎల్ఎన్ పోటీలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 31)
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రకాశం జిల్లా నోడల్ ఆఫీసర్, అడిషనల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మూడు క్లస్టర్లకు చెందిన 15 మంది విద్యార్థులు జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలకు హాజరయ్యారు. వీరి నుండి ఐదు మంది విద్యార్థులను ఎంపిక చేసి తదుపరి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రమును మమెంటో అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రవిచంద్రబాబు, సుబ్బరామయ్య ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు, నాగ శైలజ, దాత కొండపి విశ్వేశ్వరరావు,

## దివ్యగులకు ఉచిత బస్సు పాసులు అందజేత



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 31)
చిన్నగంజాం మండలంలో దివ్యగుల సంక్షేమంకై దివ్యాంగుల సమాఖ్య చేస్తున్నటువంటి కృషి మరువలేనిదని, ఇటువంటి మంచి సేవా కార్యక్రమం చేయటం అభినందనీయమని మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి అన్నారు. మంగళవారం చిన్నగంజాం వెలుగు కార్యాలయంలో మండల దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఎపిఎం సుబ్బారావు పర్యవేక్షణలో ఎంపీడీవో ధనలక్ష్మి ముఖ్య అతిథిగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రధనస్సు వరాలలో భాగంగా దివ్యాంగుల శక్తి అనేటువంటి పథకం కింద ఉచిత బస్సు పాసులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమనికి చీరాల ఆర్టీసీ డిపో తరఫున పి రవికుమార్ హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ దివ్యాంగుల శక్తి కార్యక్రమంలో భాగంగా 100 మందికి ఈ యొక్క బస్సు పాసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ బస్సు పాసులు వలన దివ్యాంగులకు ఎవరైతే ఉన్నారో వారికి ఉచితంగా వారి సహాయకులకు 50% రాయితీ వుంటుదన్నారు. ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న దివ్యాంగులు చీరాల డిపో కి పోకుండా మండల వెలుగు ఆఫీస్ నందు పొందవచ్చునని ఈ రాయితీ పాస్‌ని పోందవచ్చాని తెలిపారు. దీనిని మండల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో ధనలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధికి దివ్యాంగుల సమాఖ్య చేస్తున్నటువంటి కృషిని కోనియాడారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు విశ్రాంతమ్మ, వేణు, హనుమంతు, చిట్టిబాబు, సురేష్, సీసీలు వెంకటస్వామి, మాధవి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## మహనీయుల జయంతుల స్ఫూర్తితో సామాజిక సమస్యలపై ప్రతిఘటనలకు పూనుకుందాం


**కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి రఘురామ్ పిలుపు**

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 31)




కెవిపిఎస్ మార్కాపురం జిల్లా విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి రఘురామ్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను కేవలం దండలు వేసే కార్యక్రమాలుగా కాకుండా, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే ఉద్యమ దిశగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. దళితులపై నేటికీ కొనసాగుతున్న వివక్ష, అంటరానితనం, సామాజిక రుగ్మతలు ఇంకా సమాజంలో నీడలా వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఈ సమస్యలపై సరైన దృష్టి పెట్టకుండా, దళితుల మధ్య అనైక్యతను పెంచే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా మార్కాపురం జిల్లాలో స్మశానాల సమస్యలు, ఆక్రమణలు, రహదారుల లేమి వంటి అనేక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. దళితులపై దాడులు, బహిష్కరణలు ఇంకా కొనసాగుతున్నా, వాటిపై సరైన చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని నీరు గార్చే చర్యలకు కూడా కోరుకుంటున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కెవిపిఎస్ సమగ్రంగా కృషి చేస్తుందని, మహనీయుల కలల సమాజం నిర్మాణం కోసం పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం మార్కాపురం జిల్లా కార్యదర్శి జి బాలనాగయ్య మాట్లాడుతూ దళితుల పరిస్థితి “ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు” ఉందని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రఫీ మాట్లాడుతూ సామాజిక సమస్యలు పరిష్కారం కాకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని, ఉద్యమాల ద్వారానే మార్పు సాధ్యమని అన్నారు. ఈ సమావేశానికి ముందు కెవిపిఎస్ నాయకులు కొండేటి నగేష్ జెండా ఆవిష్కరించారు. ఈ విస్తృత సమావేశానికి ముందుగా మార్కాపురంలో బస్సు ప్రమాదంలో చనిపోయిన వారికి నివాళులర్పించారు ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు బక్క జేసురత్నం, నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జవ్వాజి రాజు మాట్లాడుతూ, దళితుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేయాలని దానికోసం గ్రామ గ్రామాన సర్వేలు నిర్వహించి సమస్యలపై ఉద్యమం కోసం సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు కత్తియోబు కొలనీడి నరేష్, రాజశేఖర్, సింగరయ్య విజయభాస్కర్ విక్టర్, తదితరులు పాల్గొన్నారు

# శేష వాహనం పైన భక్తులకు దర్శనమిచ్చిన స్వామి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 31)
బద్వేల్ పట్టణ పరిధి చెన్నంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రమేష్ శర్మ వేద పండితులు



ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయ దాతలుగా కీర్తిశేషులు పశీగా నరసింహారెడ్డి సతీమణి వెంకటసుబ్బమ్మ, వాకమల్ల వెంకటసుబ్బరెడ్డి సతీమణి ప్రభావతమ్మ, గాజుల పల్లె సుధాకర్ రెడ్డి సతీమణి శ్రావణి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం రాత్రి మాడవీధులలో శేష వాహనంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు దేవాదాయ శాఖ ఈవో రామలింగారెడ్డి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పశీగా చెన్న కృష్ణా రెడ్డి మరియు పలువురు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సాయి చైతన్య, ఆలయ సిబ్బంది కొండయ్య, సాంబయ్య, రాజు, పలువురు భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగంపల్లిలో రైతు పొలంలో విద్యుత్ మోటార్ అపహరణ

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 31)
మండల పరిధిలోని నాగంపల్లి గ్రామంలో చోరీ కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు కొండ్రు చిన్నయ్య తన పొలంలో సాగు నీటి కోసం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్‌ను గుర్తు తెలియని దుండగులు అపహరించారు. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం రోజువారీ వ్యవసాయ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం తన పొలానికి వెళ్లారు. అక్కడ ఉండాల్సిన విద్యుత్ మోటార్ కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. దొంగలు మోటార్‌కు ఉన్న వైర్లను, పైపులను కత్తిరించి మోటార్‌ను ఎత్తుకెళ్లినట్లు గమనించారు. సుమారు రూ.25 వేల విలువైన మోటార్ పోవడంతో చిన్నయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన పై బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాగు సమయంలో మోటార్ చోరీకి గురవ్వడంతో పంటకు నీరందించడం కష్టమవుతుందని రైతు వాపోతున్నారు. గ్రామంలో పోలీసులు గస్తీ పెంచి, దొంగలను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 31)
ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి కె యం రఫీ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యుటి గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకి ఇచ్చిన గైడ్లైన్స్ జీవో 5 ని సవరణ చేయాలని, మే నెల అంతా వేసవి సెలవులుగా ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్ ని మెయిన్ సెంటర్ గా మార్చాలని, ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క అవకాశం ఇవ్వండి అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు ఇతర ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ల హామీల అమలు పట్ల నిర్లక్ష్యాన్ని ఆయన వ్యతిరేకించారు. రాష్ట్రంలో 1.4 లక్షలమంది అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు పేద గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకి అనేక సేవలందిస్తున్నారు. ఐసిడిఎస్ పథకం ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయింది .ఈ కాలంలో ఐసిడిఎస్ సేవలు వలన సమాజానికి మేలు జరిగిందని అనేక స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టు తీర్పులు చెప్పాయి. సమాజానికి ఉపయోగపడుతున్న ఈ ఐసిడిఎస్ పథకాన్ని బలోపేతం చేయాలని, ఈ పథకంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లునం మూడో తరగతి ఉద్యోగులుగా ,హెల్పర్లు ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఇటీవల గుజరాత్ హైకోర్టు తీర్పు చెప్పింది.



2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడి అందరూకు గ్రా డ్యూటీ అమలు చేయాలి అని తీర్పు చెప్పింది. ఈ రెండు తీర్పులను అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు. ఐసిడిఎస్ కి సరిపడా నిధులు కేటాయించట్లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల పెరగలేదు. 42 రోజులు సమ్మె ముగింపు సందర్భంగానే అంగన్వాడీలకు 2024లో జులైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకమైన మినిట్స్ ఉంది.. ఈప్రభుత్వం వచ్చి 20 నెలలు దాటింది. అంగన్వాడీలకు వేతనాల గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు .ఇంత పెంచుతామనేది ఎటువంటి ప్రకటనలు లేవు. గ్రాట్యూటీ జీవో ఇచ్చిన నేటికీ అమలు కావట్లేదు. మట్టి ఖర్చులు జీవో అమలు చేయటానికి బడ్జెట్ లేదు.. ఇంకా సగం మంది మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా అప్ గ్రేడ్ కాకుండా మిగిలిపోయారు..అందుకే అనివార్యంగా దశలవారీగా అనేక సార్లు ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేని కారణంగా బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మార్చి2 తేదీన వేలాదిమంది అంగన్వాడీలు విజయవాడకు తరలి వచ్చారు ..ప్రభుత్వం నుండి ఏ స్పందన లేని ఫలితంగానే మహిళలు రాత్రిపూట టెంట్ లోనే బయటాయింపు జరిగింది.. మహిళలని చూడకుండా మార్చి మూడో తారీకు వేకు జామునే టెంట్ల మీద వందల మంది పోలీసులతో దాడి చేయించెశారు. లైట్ల ఆపేశారు, టెంట్లు పీకేశారు. వందల మంది మహిళలని ఈడ్చికెల్లి జీవుల్లో కుక్కారు. ఆ సందర్భంగా మా రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబీ రాణి చెయ్యి విరిగింది. కొంతమందిని గుండుసూదులతో గుచ్చారు. గాయాలైనాయి. పోలీసులు రాక్షసులాగా వ్యవహరించి వందల మందిని అరెస్టులు చేశారు. వాళ్ళని వందల కిలోమీటర్ల దూరం తీసుకెళ్లారు. కనీసం కాళకృత్యాలు తీర్చుకోవటానికి కూడా అవకాశం ఇవ్వలేదు. విజయవాడలో అరెస్టులు చేసిన వారిని పిడుగురాళ్ల, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట, బుట్టాయిగూడెం, పోలవరం, జంగారెడ్డిగూడెం, గనపవరం తదితర పోలీస్ స్టేషన్ లకి తీసుకెళ్లారు. అక్కడే వదిలేసి వచ్చారు. ఎవరి దగ్గర డబ్బులు, ఆధార్ కార్డులు లేవు. ఇంత దుర్మార్గంగా అంగన్వాడీ మహిళల మీద రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, హెప్సిబా, హెలెన్, భారతి, ప్రభావతి, జ్యోతి, లక్ష్మీ, అంజలి, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 31)
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఐ.ఇ.సి కార్యకలాపాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్వచ్ఛ సర్వేక్షన్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్ నేతృత్వంలో కనిగిరి పట్టణంలోని పి.ఎం. శ్రీ జెడ్.పి.పి బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు నాలెడ్జ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ క్లీనప్ డ్రైవ్, హ్యాండ్‌వాష్, వ్యర్థాల వర్గీకరణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు విద్యార్థులకు తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం, శుభ్రత యొక్క ప్రాముఖ్యత, సరైన చేతులు కడుక్కోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించడం మరియు స్వచ్ఛ సర్వేక్షణ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ తెలిపారు.అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రతినిధులు,హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, స్వర్ణ వార్డు శానిటరీ సెక్రటరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# హెల్మెట్ ప్రాణాలకు రక్ష ఎస్ఐ జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మార్చి 31)
వేటపాలెం లోని కాలువ సెంటర్ , స్ట్రైట్ కట్ జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జనార్దన్ పాల్గొని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ రక్షణగా నిలిచి ప్రాణాలను కాపాడుతుందని ఎస్సై పేర్కొన్నారు. హెల్మెట్ ధరించటం ప్రతి ఒక్కరు విధిగా భావించాలని ఆయన సూచించారు. సుదీర్ఘ దూరాలకు వెళ్ళేటప్పుడే కాకుండా బయటకు వచ్చే ప్రతిసారి హెల్మెట్ ధరించాలని ఎస్సై జనార్దన్ తెలియజేశారు. మనిషి ప్రాణం హెల్మెట్ తో ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

# మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 31)

బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయం తరపున ఏడవ సంవత్సరం అన్నా క్యాంటీన్ వద్ద మంగళవారం మంచినీటి చలివేంద్రాన్ని ఆర్డిఓ చంద్రమోహన్‌రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. చలివేంద్రానికి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డీవో చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డికి చలివేంద్రం నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, భూమిరెడ్డి వెంకటేష్, కెవి సుబ్బారావు, సి,వి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సుధాకర్ తోపాటు పలువురు సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం చలివేంద్రాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు మండుతున్న వేసవి నీ దృష్టిలో పెట్టుకొని బద్వేల్ పట్టణంలోని ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గత ఏడు సంవత్సరాలుగా నిరంతరాయంగా వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమన్నారు. మంచినీటి చలివేంద్రాలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట ఇటువంటి చలివేంద్రాలు సామాన్యులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వడదెబ్బ నుండి రక్షణ, తీవ్రమైన ఎండలో ప్రయాణించే బాటసారులకు కూలీలకు, తోపుడు బండి వ్యాపారస్తులు ఆటో వారు, డైలీ వారి పని చేసుకునే కార్మికులు మరియు సామాన్య ప్రజలకు చల్లని నీరు అందించడం వల్ల శరీర ఉష్ణోగ్రత క్రమపదీకరించ బడుతుందన్నారు. వడదెబ్బ తగలకుండా డిహైడ్రేషన్ నివారణ ఎండలో తిరిగేటప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని చలివేంద్రాలు ద్వారా అందుబాటులో ఉండే స్వచ్ఛమైన నీరు ప్రజలకు డిఐడి రేషన్ భారిన పడకుండా కాపాడుతుందన్నారు. పేదలు డబ్బులు పెట్టి నీరు తాగాలంటే కొనుగోలు చేసే శక్తి లేని నిరుపేదలు కార్మికులు రోజువారి కూలీలు కు ఈ ఉచిత మంచినీటి సౌకర్యం ఒక గొప్ప వరప్రసాదం లాంటిది అన్నారు, సామాజిక బాధ్యత దప్పిక తీర్చడం పరమార్థం అనే ఉద్దేశంతో ఏడేళ్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సమాజంలో ఇతరులకు స్ఫూర్తిని ఇస్తుందని భక్తితో పాటు సామాజిక సేవను జోడించడం ఈ దేవాలయం కమిటీ సభ్యులకు వారు అభినందించారు, స్వచ్ఛంద సేవా సంస్థలు మరికొందరు ముందుకు వచ్చి పట్టణంలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇందుకు సహకరించిన దాతలకు వారు కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బద్వేల్ విద్యుత్ శాఖ ఏఈ మేరీ షర్మిల రాణి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య ప్రముఖులు ఎస్.వి సుబ్బారావు, పెద్దశెట్టి రిషికేశ గుప్తా, పబ్బతి సత్యనారాయణ, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం,ఆవులేటి శేఖర్ రాయల్, రాజు, వల్లంకొండు రాఘవేంద్ర, సుబ్బు, మడపూర్ హరి, సాయి, బంటు, మున్సిపల్ కార్మికుల మేస్త్రి కాలువ నాగేంద్రబాబు, డీపీఎఫ్ నాయకులు చిన్నయ్య, పలువురు పాల్గొన్నారు.

**దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం**
**ఆర్డీవో చంద్రమోహన్‌రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**











# అంగన్వాడీల సమస్యలపట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తగదు

## సిఐటియు జిల్లా కార్యదర్శి జీవీ హెచ్చరిక






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 31)

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, నిర్లక్ష్యం వహిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. అంగన్వాడీల వేతనాలు పెంచుతామని చెప్పి హామీ ఇచ్చి, ఇప్పుడు మాట దాటవేయటం తగదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో మార్చి 2న చలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీల పై దమణ కాండ చేసి, వారిని చిత్రవద చేసి, సుదూర ప్రాంతాలలో పోలీస్ స్టేషన్లకు తరలించి కేసులు నమోదు చేయటం ఏమిటని ప్రశ్నించారు. వేతనాలు పెంచమని ఆందోళన చేస్తుంటే అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు వేతనాలు కోతవేయటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరించి ఉద్యమాన్ని ఆపాలనుకోవడం అవేకమని, అనేక సందర్భాల్లో పోరాటాల ద్వారా అనేక రాయితీలు సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ వేతనాలు పెంచమని ఉద్యమిస్తుంటే, అంగన్వాడీలకు కౌంటర్ డిమాండ్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం భయపెట్టాలనుకోవటం సరికాదని పేర్కొన్నారు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలకు న్యాయం చేస్తామని చెప్పి, ఇప్పుడు అన్యాయం చేయడం తగదన్నారు. అంగన్వాడీ హెల్పర్ల ప్రమోషన్ల లో జీవో నెంబర్ 5 తెచ్చి, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం చేసుకోవటం సరికాదన్నారు. హెల్పర్లకు ఇచ్చే ప్రమోషన్లలో పాత పద్ధతినే కొనసాగించాలని కోరారు. ఇటీవల జరిగిన ఆందోళన సందర్భంగా కోత విధించిన వేతనాలను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృకృథంతో వ్యవహరించాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనట్లయితే అంగన్వాడీలో చేసే న్యాయమైన ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని పేర్కొన్నారు. ఈరోజు సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం మండలాల నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఉలవపాడు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి సెంటర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించింది. ఈ ధర్నాలో ప్రాజెక్టు కార్యదర్శి వాకా లతా రెడ్డి మాట్లాడింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు ఉలవపాడు మండల నాయకులు సత్యనారాయణ, లింగసముద్రం సిఐటియు మండల కన్వీనర్ బి మార్తమ్మ, ఉలవపాడు మండల లీడర్స్, కత్తి బుజ్జమ్మ, యం పద్మ, నాళం శ్రీదేవి, ఎస్ గీత, ఏ నాగమణి, పి ప్రసన్న, గుడ్లూరు మండల లీడర్లు, సుమతి, కొమరగిరి సునీత, చేవూరు వరలక్ష్మి, లింగసముద్రం లీడర్లు, ఎస్కె కరీమా, పి రమణి, అల్లం మౌనిక, విజయలక్ష్మి, ప్రమీల, శైలజ, హెల్పర్లు, బి వరలక్ష్మి, కే శోభారాణి, చెంచులక్ష్మి, ఇండ్ల మహాలక్ష్మి, వసంత కుమారి, సునీత, కోటేశ్వరి, తిరుపతమ్మ, కోటిలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ముక్కెళ్లపాడు ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారుల భేటీ

(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, మార్చి 310

సమాజంలో అంటరానితనం నిర్మూలన, పౌర హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నూజెండ్ల మండలం ముక్కెళ్లపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూజెండ్ల మండల తహసిల్దార్ ముఖ్య అతిథిగా హాజరై, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, సామాజిక వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించగా, పోలీస్ డిపార్ట్మెంట్ ఏఎస్ఐ భాస్కర్ చట్టపరమైన రక్షణలు, పోలీసు సేవల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ నాయకులు చంద్ర రామకృష్ణ మాట్లాడుతూ కాలనీలోని మౌలిక వసతుల మెరుగుదలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. పౌర హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ ముగిసిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న కుంకుమపువ్వు సీరియల్ హీరోయిన్ ప్రిన్సి బి కృష్ణన్



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 31)

బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం అభయ ఆంజనేయ స్వామికి ఆలయ పూజారి వీరేశచార్యులు పంచామృత అభిషేకం ఆకు పూజ సింధూర మర్చనతోపాటు పలు రకాల విషయ పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయ దాతలుగా పబ్బతి సత్యనారాయణ, శ్రీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అలాగే స్వామివారిని దర్శించుకున్న కుంకుమపువ్వు సీరియల్ హీరోయిన్ ప్రిన్సీ బి కృష్ణన్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకున్న సీరియల్ హీరోయిన్ ప్రిన్సి బి కృష్ణన్‌కు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాల శాలువాతా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేయడం జరిగింది. మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి వారిని ఈ మంగళవారం దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతం. వేద పండితులు వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి సన్నిధిలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ఎంతో భక్తిని, ప్రశాంతతను ఇచ్చిందన్నారు. ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ తనను శాలువాతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం తనకు మరువలేని అనుభూతిని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో పోకల సుబ్బారెడ్డి వారి సతీమణి సుజాత, పోకల నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న అనిల్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 31)

మార్కాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పీ4 కార్యక్రమం సందర్భంగా సేవ- ఎన్జీవో (సొసైటీ ఫర్ ఎన్విరాన్మెంటల్ విలేజ్ యాక్టివిటీస్) అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ సంస్థ డైరెక్టర్ కందుల అనిల్ కుమార్‌కి ప్రత్యేక గౌరవం లభించింది. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ యం. విజయ సునీత స్వయంగా ప్రశంసా పత్రాన్ని అంది జేసి ఆయన సేవలను కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, పర్యా వరణ పరిరక్షణ మరియు సామాజిక సేవలలో సేవా ఎన్జీవో చేస్తున్న కృషి ఎంతో ప్రాముఖ్యమైనదని కలెక్టర్ పేర్కొన్నా రు. ఈ సత్కారం సేవా ఎన్జీవో బృందానికి మరింత ఉత్సాహాన్ని నింపగా, ప్రజల నుండి కూడా ప్రశంసలు వెల్లు వెత్తుతున్నాయి. సమాజ సేవలో ముందుండి సేవలందిస్తున్న అనిల్ కుమార్ కృషి మరెందరికో ఆదర్శంగా నిలుస్తోంది అన్నారు.

## నగరపాలక సంస్థకి దోమలు నివారించే మిషన్‌ను అందజేసిన 17 వ డివిజన్ నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)



ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 17వ డివిజన్ ప్రగతి కాలనీ ఇన్చార్జి మన్నం మోహన్ రావు ఆధ్వర్యంలో నగరంలో దోమలు నివారించేందుకు నగరపాలక సంస్థకి దోమలు నివారించే మిషన్‌ను అందజేశారు. ఆ మిషన్‌ను జిల్లా టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చేతుల మీదుగా ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావుకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్‌లోని నాయకులు పెండెం సుజాత, కట్ట ఆంజనేయులు, సహకరించారు




## ఏపీ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

ఏపి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, ఒంగోలు ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు జరుగుతుంది. స్థానిక ఒంగోలు ప్రాజెక్టు కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి.మహేష్ మాట్లాడుతూ అంగన్వాడీలకు, కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యుయేట్ గ్రాడివిటీ గైడ్లైన్స్ జీవోను ఐదును సవరణ చేయాలని పెండింగ్లో ఉన్న మినీ సెంటర్ మెయిన్ సెంట్రల్ గా మార్చాలని , ఐసిడిఎస్ పథకం ప్రారంభించి 50 సంవత్సరాలు అవుతున్న ఐసిడిఎస్ సేవలు వలన సమాజానికి మేలు జరుగిందని అనేక స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టు తీర్పులు చెప్పాయన్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి కె.ఎమీమా, కె.వి సుబ్బమ్మ, జ్యోతి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 31)

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం నిర్వహిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను స్వామివారి గుడిలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రియల్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. స్వామి వారి కళ్యాణం ఏప్రిల్ 2వ తేది వేకువ జామున తెల్లవారితే శుక్రవారం జరుగుతుందన్నారు. తరువాత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు వివిధ తేదీలలో వివిధ వాహనాలలో భక్తులకు కన్నుల పండుగ దర్శనమిస్తారని తెలిపారు. కావున మార్కాపురం పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విచ్చేసి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి టెంపుల్ ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## హనుమంతు ని వాహనం పై శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఊరేగింపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 31)

శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు బ్రహ్మోత్సవముల సందర్భంగా హనుమంతు ని వాహనం పై ప్రసన్న చెన్నకేశవ స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి రావెళ్ల శివశంకర్, ఆలయ చైర్మన్ సురేష్, పాలపర్తి లక్ష్మి నారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు, కూచిపూడి నృత్యాలు అలరించాయి. బ్రహ్మోత్సవాల ఊరేగింపులో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com